మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# పాలమూరుపై పట్టెవరిది?

- రెండు దఫాలుగా బీఆర్ఎస్‌దే హవా..
- ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే పోటీ..
- నువ్వా నేనా అనే రీతిలో ప్రచారాలు
- పొద్దంతా జనాల్లోనే అభ్యర్థులు..
- మార్పు నినాదంతో ఒకరు.. అభివృద్ధి సంక్షేమంతో మరొకరు..
- ఉత్కంఠ పోరులో నెగ్గేవదెవరు..తగ్గేదెవరు

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 18, ప్రభాతవార్త:** పాలమూరు జిల్లాలో ఎన్నికల పోరు జోరుమీదున్నది. మహబూబ్‌నగర్. జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాల్లో గత రెండు దఫాలుగా బీఆర్ఎస్‌దే హవా కొనసాగుతున్నది, అయితే ఈసారి మాత్రం అందుకు భిన్నంగా కాంగ్రెస్ దూసుకొచ్చింది. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే పోరు ఉన్నట్లు తెలుస్తున్నది. మహబూబ్‌నగర్ మినహా మిగతా రెండు స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను ఆలస్యంగా ప్రకటించడం ప్రచారంలో కాస్త వెనుబడ్డారు. అయితే ప్రధానంగా మూడు స్థానాల్లో మాత్రం కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ మధ్యే పోటీ ఎక్కువగా ఉంటుంది. అభివృద్ధి, సంక్షేమ నినాదంతో బీఆర్ఎస్ అభ్య ర్థులు ప్రచారంలో ఉండగా, మార్పు నినాదంతో కాంగ్రెస్ అభ్యర్థులు ప్రచారాస్త్రాలుగా వాడుకుంటున్నారు.

**దేవరకద్ర నియోజకవర్గం**



ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జి మధుసూదన్‌రెడ్డి, కొండా ప్రశాంత్‌రెడ్డి

**దేవరకద్ర ఎవరికి ముద్ర..**

దేవరకద్ర 2009లో ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటైంది. ఇప్పటికీ మూడు సార్లు సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. 2009లో ప్రధానంగా టీడీపీ, కాంగ్రెస్ మధ్యే పోటీ ఉన్నా.. కాంగ్రెస్ అభ్యర్థి స్వర్ణసుధాకర్‌రెడ్డిపై టీడీపీ అభ్యర్థి సీతాదయాకర్‌రెడ్డి 19036 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా రావుల రవీంద్రనాథ్‌రెడ్డి, ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా జేపీఎన్‌సీఈ రవికుమార్ పోటీ చేసి మూడు, నాలుగో స్థానాల్లో నిలిచారు. ఇదిలా ఉండగా 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీన్ మొత్తం మారింది. తెలంగాణ వాదం బలంగా ఉండడంతో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బరిలో నిలిచి 66 354 ఓట్లు సాధించికాంగ్రెస్ అభ్యర్థి డోకూరుపవన్ కుమార్‌రెడ్డిపై గెలుపొందారు. 2018లోనూ అభివృద్ధి, సంక్షేమ నినాదంతో ముందుకెళ్లిన బీఆర్ఎస్ అభ్యర్థి ఆల 96,130 ఓట్లతో పొంది కాంగ్రెస్ అభ్యర్థిపై 35248 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.అయితే అనంతరం డోకూరు పవన్‌కుమార్‌రెడ్డి బీజేపీలో చేరడం గమనార్హం. 2009లో 66.68 శాతం ఓట్లు పోలవ్వగా, 2014లో 71.40 శాతం, 2018 లో 85.11 శాతం ఓట్లు పోలయ్యాయి. దేవరకద్ర నియోజకవర్గంలో బీసీ వర్గాల ప్రాబల్యం అధికంగా ఉంటుంది. అయినా కూడా మొదటి నుంచి రెడ్డి సామాజిక వర్గాల నుంచి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. మొదటగా 2009లో టీడీపీ అభ్యర్థి సీతాదయకర్‌రెడ్డి గెలువగా 2014, 2018లో ఆల వెంకటేశ్వర్‌రెడ్డి విజయం సాధించారు. అయితే మరో సారి గెలిచి తన సత్తాచాటి హ్యాట్రిక్ సాధించేందుకు ముందు కుసాగుతున్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా చెక్ డ్యాంలు కట్టిన నేతగా ఆలకు ప్రత్యేక గుర్తింపు ఉన్నది. అయితే కాంగ్రెస్ అభ్యర్థి , డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి (జీఎంఆర్) గత రెండేండ్లుగా నియోజకవర్గంలో యాక్టివ్‌గా ఉంటున్నారు. ప్రభుత్వ వ్యతిరేఖ కార్యకపాలు, యువగర్జన లు, నిర్వహిస్తూ మైలేజ్ సంపాదించారు. పార్టీ కార్యక్ర మాలతో పాటు,కమిటీలు వేస్తూ క్యాడర్‌ను బలోపేతం చేసుకున్నారు. ఇదిలా ఉండగా జి మధుసూదన్‌రెడ్డికి టికెట్ ఇవ్వడంతో పార్టీలో ముందు నుంచి ఉన్న కొందరు నాయకు లు వ్యతిరేఖిస్తున్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశించిన వ్యక్తుల్లో బీసీ నేతగా ఎదిగిన కాటం ప్రదీప్‌గౌడ్, కొండా ప్రశాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు. టికెట్ జి మధుసూదన్‌రెడ్డికి కేటాయించడంతో కొండా ప్రశాంత్‌రెడ్డి బీజేపీలో చేరి భారతీయ జనతాపార్టీ తరపున టికెట్ సంపాదించారు. కాటం ప్రదీప్‌గౌడ్ కాంగ్రెస్‌లో చేరారు. అసమ్మతి రాగం వినిపిస్తుండడంతో కాంగ్రెస్ గెలుపోటములపై ఏమాత్రం ప్రభావం చూపుతుందో వేచిచూడాల్సి ఉంది.

**దేవరకద్ర నియోజకవర్గ వివరాలు..**

| | |
|---|---|
| మొత్తం పంచాయతీలు | : 141 |
| పోలింగ్ కేంద్రాలు | : 285 |
| మొత్తం ఓటర్లు | : 228084 |
| మహిళలు | : 114556 |
| పురుషులు | : 113528 |

**జడ్చర్లపై జెండా పాతేదెవరు..**

ఉమ్మడి మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో జడ్చర్ల 1962లో ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటైంది. తొలి ఎమ్మెల్యేగా కొత్తకేశవులు ఎన్నికయ్యారు. ఇప్పటికీ 13సార్లు స్వాంత్రిక ఎన్నికలుజరుగగా రెండుసార్లు ఉప ఎన్నికలు వచ్చాయి. మొదటి నుంచి కాంగ్రెస్, టీడీపీ మధ్యే పోటీ ఉన్నా బీఆర్ఎస్ (టీఆర్ఎస్) ఏర్పడ్డ నాటి నుంచి స్థానిక సిట్టింగ్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్థానికంగా ఉండడం ఉద్యమంలోనూ కీలకంగా ఉండడంతో ఆయనకు బాగా కలిసొచ్చింది. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రస్తుతం ప్రధానంగా జడ్చర్లలో పోటీ బీఆర్ఎస్ -కాంగ్రెస్ మధ్యే పోటీ ఉన్నది. బీజేపీ మొదటి నుంచి క్యాడర్‌ను పెద్దగా ఏర్పాటు చేసుకోకపోవడంతో కాస్త వెనుకంజలో ఉన్నది.

**పోటాపోటీలో నెగ్గేదెవరు:** జడ్చర్ల నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికే మరోసారి టికెట్ ఇవ్వడంతో ప్రచారంలో ముందంజలో ఉన్నారు. హ్యాట్రిక్ విజయం దిశగా అడుగులు వేస్తున్నారు. అభివృద్ధి సంక్షేమం నినాదాలతో పాటు మేనిఫెస్టోలోని కొత్త పథకాలను

**జడ్చర్ల నియోజకవర్గం**



లక్ష్మారెడ్డి, అనిరుధ్‌రెడ్డి, చిత్తరంజన్ దాస్

చూపిస్తు ప్రచారంలో ముందుకుసాగుతున్నారు. గత వారం కాంగ్రెస్ అభ్యర్థిగా అనిరుధ్‌రెడ్డికి టికెట్ కేటాయించడంతో అప్పటికే టికెట్ ఆశించిన ఎర్రశేఖర్ అసంతృప్తితో పార్టీని వీడారు. మరుసటి రోజే మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.లక్ష్మారెడ్డి గెలుపుకోసం తన శాయశక్తులా కృషి చేస్తానని వెల్లడించారు. నియోజకవర్గంలో బీసీ ఓట్లు అధికంగా ఉండడం, బీసీ నేత ఎర్రశేఖర్ బీఆర్ఎస్‌లో చేరడంతో లక్ష్మారెడ్డికి మరింత బలం చేకూరినట్లు అయింది. ఇదిలా ఉండగా బీజేపీ అభ్యర్థిగా జక్కుల చిత్తరంజన్ దాస్‌కు మూడో జాబితాలో టికెట్ కేటాయించారు. ముందు నుంచే జడ్చర్లలో బీజేపీ కాస్త బలహీనంగా ఉండడం, పార్టీ క్యాడర్‌ను సరిగా కాపాడుకోలేకపోవడం, బలమైన నాయకత్వం లేకపోవడం బీజేపీకి మైనస్‌గా ఉన్నాయి.

**జడ్చర్ల నియోజకవర్గం వివరాలు..**

| | |
|---|---|
| పోలింగ్ కేంద్రాలు | : 274 |
| మొత్తం ఓటర్లు: | : 2,21,395 |
| మహిళలు | : 105469 |
| పురుషులు | : 106922 |

**పాలమూరులో 10సార్లు బీసీ నేతలకు పట్టం..**

– ఓటర్ల ఆశీస్సులు అభివృద్ధికా..? మార్పుకా..?

పాలమూరు అంటనే రాష్ట్రంలోనే కాదు దేశంలోనే ఓ ప్రత్యేకత ఉంటుంది. వెనకబడ్డ జిల్లాగా, వలసలకు నిలయంగా ఉండేది. స్వరాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న పథకాలు , సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ముందుడుగు వేయడంతో మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో మార్పు చోటుచేసుకుంటున్నది. వలసలు తిరిగిరావడమే కాదు ఈ ప్రాంతానికే వలసలు వచ్చేలా మార్పులు జరిగాయి. 2014కు ముందు తర్వాత అనే స్థాయిలో మహబూబ్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధి బాటలో పయనించింది. స్వతంత్ర భారతదేశంలో 1952లో ప్రత్యేక నియోజకవర్గంగా పాలమూరు ఏర్పాటైంది. ఇప్పటివరకు రెండు ఉప ఎన్నికలతో కలిపి 17సార్లు ఎన్నికలు జరిగాయి. 5సార్లు కాంగ్రెస్ అభ్యర్థులు గెలువగా, మూడు సార్లు కాంగ్రెస్ అభ్యర్థులు, మూడు సార్లు స్వతంత్ర అభ్యర్థులు, రెండుసార్లు టీఆర్ఎస్, ఒక్కోసారి ప్రజాపార్టీ, కాంగ్రెస్ ఐ పార్టీల అభ్యర్థులు విజయం సాధించారు. అందులో 10సార్లు బీసీ వర్గాల నేతలు,నాలుగుసార్లు రెడ్డి వర్గం, రెండు దఫాలు మైనార్టీ నేతలు గెలుపొందారు.

**బరిలో వీరే :** ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ నుంచి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఏపీ మిథున్‌రెడ్డి బరిలో ఉండగా బీఆర్ఎస్ నుంచి బీసీ సామాజిక వర్గానికి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ నామినేషన్ వేశారు. బీఎస్పీ నుంచిపి.స్వప్న, జనశంఖారావం పార్టీనుంచి సీ శ్రీనివాసరెడ్డి, ఆల్ ఇండియా ఫార్వార్డ్ పార్టీ నుంచి మున్నూరు రవి, భారత చైతన్య పార్టీ టి కృష్ణ, కామారం ఎల్లప్ప యుగతులి పార్టీ నుంచి, బహుజన్ ముక్త్ పార్టీ నుంచి ఇక్బాల్ అహ్మద్ ఖాన్, స్వతంత్ర అభ్యర్థులుగా మల్కాపురం శ్రీనివాస్‌గౌడ్, ఏ శ్రీశైలం,ఎంశ్రీనివాసులు,అశోక్‌కుమార్,కారుకొండ శ్రీనివాసులు, మహ్మద్ షరీఫ్, ప్రగతి శీల సమాజ్ నుంచి ఎంఏ ఖాదర్, భారత చైతన్య యువజన పార్టీ నుంచి టి కృష్ణ, ధర్మసమాజ్ పార్టీ నుంచి కే రాములు తదితరులు నామినేషన్ వేశారు. అయితే ప్రధానంగా పోటీ మాత్రం బీఆర్ఎస్, కాంగ్రెస్,బీజేపీ మధ్యే ఉండనున్నది.

**మహబూబ్‌నగర్ భౌగోళిక అంశాలు..**

ఆరో నిజాం మీర్ మహబూబ్‌అలీఖాన్ పేరిట మహబూబ్ నగర్‌కు ఆ పేరు వచ్చింది. మొదట నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంగా ఉండగా మొదటి రైల్వే లైన్ మహబూబ్‌నగర్ మీదుగా వేయడంతో జిల్లా కేంద్రాన్ని ఇక్కడకు మార్చారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సమీపంలో 700ఏండ్ల చరిత్ర గల పిల్లలమర్రి పర్యాటక కేంద్రంగా ఉన్నది. 2008 లో పాలమూరు విశ్వవిద్యాలయం ఏర్పాటైంది. 167జాతీయ రహదారి పట్టణం మీదుగా వెళ్తుంది. తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే అతిపెద్ద 2వేల ఎకరాలకు పైగా కేసీఆర్ అర్బన్ ఎకో పార్కును అభివృద్ధి చేశారు. మహబూబ్‌నగర్ ట్యాంకబండ్, మినీ శిల్పారామం, నెక్లెస్ రోడ్డు, ఐలాండ్, తీగల వంతెనతోపాటు జంక్షన్ల అభివృద్ధి, బైపాస్ రోడ్డుతో మహ

**మహబూబ్‌నగర్ నియోజకవర్గం**



శ్రీనివాస్‌గౌడ్, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మిథున్‌రెడ్డి

బూబ్‌నగర్ రూపురేఖలు మారాయి. పేదల తిరుపతిగా పేరు గాంచినమన్యంకొండ క్షేత్రం మహబూబ్‌నగర్ మండలంలోనే ఉన్నది. మన్యంకొండకు రహదారి అభివృద్ధి, సెంట్రల్ లైటింగ్, కొండపై వసతిగృహాలు ఇప్పటికే ఏర్పాటు కాగా, బడ్జెట్ హోటల్, రోప్‌వే ప్రతిపాదనలు పంపడంతో పనులు కొనసాగుతున్నాయి.

**బీఆర్ఎస్‌కు పెరిగిన బలం...**

వివిధ పార్టీలకు చెందిన సీని యర్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరడంతో కారు గుర్తు పార్టీకి మరింత బలం చేకూరినట్లు అయ్యింది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, డీసీసీ మాజీ అధ్యక్షుడు ముత్యాల ప్రకాశ్, మాజీ మంత్రి పి చంద్రశేఖర్, మైనార్టీ సీనియర్ నాయకుడు ఇబ్రహీం పార్టీలో మంత్రులు కేటీఆర్, శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. దీనికితోడు బీసీ నేత కావడం, గత తొమ్మిదిన్నరేండ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో శ్రీనివాస్‌గౌడ్ ప్రజల్లోకి వెళ్తున్నాడు. ముందునుంచి స్థానికంగా ఉండడం, నిత్యం అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల్లో ఉండేలా చూసుకోవడం మంత్రికి ప్లస్‌గా మారునున్నాయి. అయితే మొన్నటి దాకా బీజేపీలో ఉన్న యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల కాంగ్రెస్‌లో చేరి బరిలో నిలిచారు. అధికార పార్టీ నేతలు భూకబ్జాలు చేస్తున్నారని, మహబూబ్‌నగర్ ప్రజలను ఇబ్బందులకుగురి చేస్తున్నారని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, పేదలకు నిత్యం అండగా ఉంటానంటూ ప్రచార అస్త్రంగా వాడుకుంటున్నారు. మరోవైపు బీజేపీ అభ్యర్థిగా మిథున్‌రెడ్డి ప్రజల్లో ఉంటున్నారు. మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి తనకు వద్దని, తన యుడికి టికెట్ ఇప్పించుకున్నారు. యువకులు రాజీకయాల్లోకి రావాలని, గత నాలుగేండ్లుగా పార్టీ వ్యవహారాలు, సభలు, సమావేశాలు చూసుకుంటడంతో మిథున్‌రెడ్డి ప్రజల్లో ఉంటున్నారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా కొంతమేరకు కాంగ్రెస్ వేవ్ వస్తుండడం, మహబూబ్‌నగర్‌పై ఎంత మేరకు ప్రభావం చూపుతుందో చూడాల్సి ఉంది. అభివృద్ధి, సంక్షేమ నినాదంతో శ్రీనివాస్‌గౌడ్ దూసుకుపోతుండగా,మార్పు నినాదంతో యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, హిందుత్వం, కేంద్ర పథకాలతోనే అభివృద్ధి జరిగిందంటూ మిథున్‌రెడ్డి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటర్ల తీర్పు ఎటువైపు ఉంటుందో , ఎవరిని పట్టం కడుతారో డిసెంబర్3 వరకు వేచి చూడాల్సిందే..

**మహబూబ్‌నగర్ నియోజకవర్గ వివరాలు..**

| | |
|---|---|
| పురుషులు | : 1,21,397 |
| మహిళలు | : 1,21,960 |
| మొత్తం ఓటర్లు | : 2,43,367 |
| పోలింగ్ కేంద్రాలు | : 272 |

# అన్నదాతల్లో చిగురించిన ఆశలు



ట్రయల్ రన్‌లో పారుతున్న జలాలను చూస్తున్న రైతులు

- మార్కండేయ ట్రయల్ రన్ ప్రారంభం
- బీడు భూములను ముద్దాడనున్న కృష్ణా జలాలు
- సాగులోకి రానున్న దాదాపు 8 వేల ఎకరాల ఆయకట్టు

**బిజినేపల్లి,నవంబరు 18 ప్రభాతవార్త:** దశాబ్దాలుగా సాగు నీటి కోసం ఎదురుచూసిన ఆ గ్రామాల ఆశలు ఫలించాయి. బీడుబారిన పొలాలను చూస్తూ, వలసపోయిన వారి బతుకుల్లో కొత్త ఆశలు చిగురించాయి. ఎంజిఎల్ఐ పథకం కింద అదనంగా మార్కండేయ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిచేసి శనివారం ట్రయల్ రన్ కావడంతో ఎత్తు ప్రాంతాల్లో ఉన్న గ్రామాలు, తండాల్లోని పొలాలు కృష్ణా జలాలతో జీవం పోసుకోనున్నాయి. మార్కండేయ, కేసరిబండ మిని రిజర్వాయర్ల కోసం 80 కోట్లతో అధికార యంత్రాంగం అంచనాలు రూపొందించి, హిందూస్థాన్ ఇంజనీరింగ్ సిండికేట్ కంపెనీ ద్వారా మార్కండేయ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును పూర్తి చేసింది. పనులు పూర్తి కావడంతో శనివారం ట్రయల్ రన్ చేయడంతో అన్నదాతల్లో కొత్తఆశలు చిగురించాయి. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోనిఐదు గ్రామపంచాయతీలతోపాటు 18 గిరిజన తండాలు, ఈ మిని రిజర్వాయర్ల ద్వారా అర టిఎంసి నీటితో దాదాపుఎనిమిదివేల ఎకరాలు సాగుకు నోచుకోనున్నాయి.

**సాగునీరందే గ్రామాలు ఇవే:** కేసరిబండ రిజర్వాయర్లతో బిజినేపల్లి మండలంలోని గంగారం, లట్టుపల్లి, మమ్మాపల్లి, పోలేపల్లి గ్రామాలతో పాటు పెద్దతండా, వసురాం తండా, కీమ్యాతండా, కేసర బండ తండా, పెద్దహేమ్లా తండా,అలుగు తండా,ఎర్రకుంట తండా బద్యతండా, అలుగుతండా, ఎర్రకుంట తండా, బద్యతండా, రావుల చెరువుతండా,ఇప్పలతండా, బోరుసుగడ్డ తండా, చిన్న పేరుతండా, పూల్‌సింగ్ తండా, హీర్యాతండా, సాగునీటి భీముడితండా, మెల్లగడ్డ తండా, శాయినపల్లి తండాల్లో దాదాపు ఎనిమిది వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. ఎంజిఎల్ఎస్ఐ కింద మార్కండేయ, కేసరి బండ మిని రిజర్వాయర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. మండలంలోని ఐదు గ్రామ పంచాయతీలతో పాటు 18 గిరిజన తండాలు, రిజర్వాయర్ల ద్వారా సాగునీరందించేందుకు 2022 సంవత్సరంలో ప్రభుత్వం వేగవంతంగా చర్యలు చేపట్టింది. సాగునీటి పారుదలశాఖ ఇంజనీర్ల బృందం ఈ రిజర్వాయర్ల కోసం ప్రణాళికలు సిద్ధం చేసి పనులు పూర్తి చేసింది. మార్కండేయ, కేసరి బండ రిజర్వాయర్ల నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానని అప్పట్లో సీఎం కెసిఆర్ స్వయంగా చెప్పడంతో ఈ ప్రాంతంలో సాగునీరందించే ప్రక్రియకు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి వేగవంతంగా పనులు ప్రారంభించారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ఇప్పటికే ఎంజిఎల్ఎస్ఐ ద్వారా 108 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుండగా ఈ రిజర్వాయర్ల ద్వారా అదనంగా మరో ఎనిమిది వేల ఎకరాల ఆయకట్టు నీరందుతుంది. దీంతో గిరిజన తండాల నుంచి వలసలు పోతున్న వారికి సైతం రిజర్వాయర్ల నిర్మాణంతో తిరిగి తమ జీవనోపాధి కోసం పల్లెలకు చేరుకునే అవకాశం ఏర్పడింది. రిజర్వాయర్లు పూర్తయి బిజినేపల్లి మండలంలోని ప్రతి ఎకరాకు నీరంది సస్యశ్యామలం కావడం ఖాయమని ఈ ప్రాంత రైతాంగం ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**చెరువులు, కుంటలకు జలకళ:** దశాబ్దాలుగా సాగునీరు లేక జీవకళను కోల్పోయిన చెరువులకు ఎంజిఎల్ ద్వారా ఈ ప్రాంతంలోని చెరువులు, కుంటల జలకళను సంతరించుకున్నాయి. మండలంలోని బిజినేపల్లి, నందివడ్డెమాన్, పాలెం, ఖానాపూర్, వట్టెం, గ్రామాల్లోని చెరువులతో పాటు కుంటలు నీటితో నిండి ఆయకట్టు ప్రాంతం సస్యశ్యామలంగా మారింది. మత్స్య సంపద పెద్ద మొత్తంలో పెరిగి ఈ ప్రాంత రూపురేఖల్లో మార్పు తెచ్చింది. మార్కండేయ రిజర్వాయర్ నిర్మాణంలో బిజినేపల్లి, తండాలకు సాగునీరంది ఈ రిజర్వాయర్లు కల్ప తరువుగా మారనున్నాయి.



మార్కండేయ ట్రయల్‌రన్‌తో పారుతున్న కృష్ణా జలాలు

# వినియోగంలోకి కొత్త ఈవిఎంలు

- ■ఎక్కడైనా సమస్య తలెత్తితే 20 నిమిషాల్లో మార్చేలా ఏర్పాట్లు
- ■ఎన్నికల సాధారణ పరిశీలకులు సంజయ్‌కుమార్ మిశ్రా



సమావేశంలో మాట్లాడుతున్న సంజయ్‌కుమార్ మిశ్రా

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 18 ప్రభాతవార్త :** రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కొత్త ఈవిఎంలు వినియోగిస్తున్నట్లు ఎన్నికల సాధారణ పరిశీలకులు సంజయ్‌కుమార్ మిశ్రా అన్నారు. శనివారం జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఈవిఎంల రెండవ విడత రాండమైజేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పోటీలో ఉన్న అభ్యర్థుల ఏజెంట్లు మాట్లాడుతూ పోలింగ్ సందర్భంగా ఎక్కడైనా ఈవిఎంలకు ఇబ్బందులు తలెత్తినట్లయితే 20 నిమిషాలలో కొత్త ఈవిఎంలు ఏర్పాటు చేసే విధంగా చూడాలని కోరగా ఇందుకు స్పందించి ఆయన మాట్లాడుతూ గతంలో మాదిరి కాకుండా ఈ విడత ఎన్నికలలో అన్ని కొత్త ఈవిఎం మెషిన్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అంతేకాక రహదారి సౌకర్యం బాగా ఉంది, టెక్నాలజీ పెరిగినందున ఎలాంటి సమస్య తలెత్తితే కొత్త యూనిట్ మార్చేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రతినిధుల సమక్షలో ఈవిఎంల రెండవ విడత రాండమైజేషన్ కార్యక్రమాన్ని ఆయన పూర్తి చేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ మాట్లాడుతూ ఈవిఎంల రాండమైజేషన్ కార్యక్రమంలో భాగంగా రాజకీయ పక్షాల ప్రతినిధుల సమక్షంలో ముందుగా మహబూబ్‌నగర్ లోని వేర్ హౌసింగ్‌లో ఈవిఎంలకు ఫస్ట్ లెవల్ చెకింగ్ నిర్వహించడం జరిగిందని, అలాగే మొదటి విడత రాండమైజేషన్ నిర్వహించిన తర్వాత ఈవిఎంలను సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అప్పగించడం జరిగిందని, జిల్లాలో అన్ని నియోజక వర్గాలలో 15 మంది అభ్యర్థులలోపే పోటీలో ఉన్నందున ఒకే బ్యాలెట్ యూనిట్ సరిపోతుందని తెలిపారు. రెండవ విడత రాండమైజేషన్ అనంతరం మూడో విడత రాండమైజేషన్‌లో ఏ పోలింగ్ స్టేషన్‌కు ఏ బ్యాలెట్ యూనిట్, ఈవిఎం వెళుతుందన్నది తెలుస్తుందని, ఈనెల 21 లే 22న ఈవిఎంల కమిషనింగ్ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎస్. మోహన్‌రావు, ఏఆర్ఓ శ్రీనివాసులు, అభ్యర్థుల ఏజెంట్లు ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తనిఖీలు ముమ్మరం చేయండి

- పోలింగ్ కేంద్రాల్లో పక్క ఏర్పాట్లు ఉండాలి - ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్18 ప్రభాతవార్త:** ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో తనిఖీలు కట్టుదిట్టం చేయాలని, పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసతులు ఏర్పాటు చేసి ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ ఆదేశించారు. శనివారం సాయంత్రం మంతటిగడ్డ, తాడూర్ మేడిపూర్ వద్ద గల సర్వే లైన్స్, ఎస్ఎస్‌టీ బృందాల చెక్‌పోస్టు తనిఖీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అకస్మికంగా సందర్శించారు. వాహనాల తనిఖీ, జప్తులపై అధికారులకు పలు సూచనలు చేశారు. చెక్ పోస్టుల వద్ద తనిఖీలు పక్కగా నిర్వహించాలని, తనిఖీ సమయంలో నగదు, మద్యం రాజకీయ పార్టీల ఉచితాలు తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు. నగదుకు సంబంధించి రూ.50వేల కంటే ఎక్కువ రూ.10 లక్షలు వరకు రసీదులు చూపించాలని, రూ.10లక్షలు దాటితే సంబంధిత రసీదులు ఉన్నప్పటికి నగదు, వాహనాన్ని జప్తు చేయాలని ఆదేశించారు. మద్యం, బంగారం తదితర వస్తువుల విలువ రూ.50వేల వరకు ఉంటే ఎలాంటి జప్తు అవసరం లేదని, రూ.50వేలకు మించి రూ.10లక్షల లోపు ఉంటే అనుమతులు చూపించాలన్నారు. ప్రతి వాహనాన్ని తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు. అంబులెన్స్‌లను సైతం తనిఖీ చేయాలన్నారు. తనిఖీల అంశాన్ని క్షుణ్ణంగా రికార్డు చేయాలని ఆదేశించారు. తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. వాహనాల తనిఖీలను పరిశీలించారు. అనంతరం తాడూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 247,248 పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.ఆయన వెంట తహసీల్దార్ ప్రమీల, సంబంధిత బూత్ లెవల్ అధికారులు ఉన్నారు.



తనిఖీ కేంద్రాలను తనిఖీ చేస్తున్న ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

# నియంతృత్వ పోకడలతోనే బీఆర్ఎస్ ఓడిపోతుంది

- తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకుందాం : మాజీ ఎంపీ మందా జగన్నాథం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ మందా జగన్నాథం

**వెల్దండ, నవంబర్ 18 ప్రభాతవార్త:** అధికారమంతా ఒకరి చేతిలోనే కేంద్రీకృతమై చెప్పుకోలేని పరిస్థితులు దాపురించాయని, నియంతృత్వ పోకడలతోనే బీఆర్ఎస్ పార్టీ ఓడిపోతుందని మాజీ ఎంపీ మందా జగన్నాథం అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాజీ ఎంపీ మందా జగన్నాథం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నిరంకుశ పాలనను అంతమొదించేందుకు ప్రజలందరు సిద్ధమయ్యారని, విద్యార్థి దశ నుంచి ఇందిరాగాంధీ అభిమానిని అని, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని రావడానికి ప్రతి ఒక్కరు సంసిద్ధులయ్యారని పేర్కొన్నారు. సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా నిర్మించుకుందామనుకుంటే నేడు కేసీఆర్ ఒంటెద్దు పోకడలతో ఆడియాశలయ్యాయని, అప్రజాస్వామికంగా, రాజ్యాంగ విరుద్ధంగా పాలన కొనసాగిస్తున్నారన్నారు. అంబేద్కర్ వారసుడిగా, నాలుగు సార్లు పార్లమెంట్ సభ్యుడిగా, నేడు సీఎం కేసీఆర్ పాలన చూస్తుంటే ఎంతో ఆవేదనకు గురవుతున్నామని, ప్రజా సమస్యలను సీఎం కేసీఆర్‌కు చెప్పుకుందామని ప్రగతి భవన్‌కు వెళ్లిన నేడు ప్రగతి భవన్ గేటును తాకే పరిస్థితి లేదన్నారు. ఇవన్ని పరిస్థితులను చూసి బాధ కలిగి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించినంతా మాత్రన దళితుల జీవితాల బాగు పడలేదని, అవమానలు భరించలేక పోరాడితే పోయేదేమి లేదని బానిస సంకెళ్లని, ప్రజా సమస్యలు కాపాడే కాంగ్రెస్ పార్టీని ప్రజలందరు ఆదరిస్తున్నారని, రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, నాయకులు వరప్రసాద్‌రెడ్డి, సంజీవ్‌కుమార్‌యాదవ్, మట్ట వెంకటయ్యగౌడ్, రామస్వామి, సురేష్‌రెడ్డి, పోలే రాజు, శంకర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

# విజయవంతంగా పోలింగ్ సిబ్బంది రెండోవ దశ ర్యాండమైజేషన్

**- ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ - ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో 826 పోలింగ్ కేంద్రాలకు 3964 మందికి ఎన్నికల విధుల కేటాయింపు**



అధికారులతో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,నవంబర్18 ప్రభాతవార్త:** జిల్లాలో నవంబర్ 30న నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ నాగర్‌కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల సాధారణ పరిశీలకులు మిథిలేష్ మిశ్రా, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు సతీష్‌కుమార్ సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ఉదయ్‌కుమార్ పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట 3 నియోజకవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలతో పాటు కల్వకుర్తి పరిధిలోని 103 పోలింగ్ కేంద్రాలకు, జడ్చర్ల పరిధిలో 22 పోలింగ్ కేంద్రాలతో పాటు మొత్తం పోలింగ్ కేంద్రాలు 826 ఉన్నాయని, కొల్లాపూర్ నియోజకవర్గంలోని వీపనగండ్ల, పాన్‌గల్, చిన్నంబావి మండలాల పరిధిలోని 114 పోలింగ్ కేంద్రాలు వనపర్తి జిల్లాలో ఉన్నాయని, వాటికి సిబ్బందిని వనపర్తి జిల్లా కలెక్టర్ కేటాయిస్తారని, జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఊర్కొండ మండలంలోని 22 పోలింగ్ కేంద్రాల సిబ్బందిని ఇక్కడి నుంచే కేటాయిస్తామన్నారు. మొత్తం 826 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఓపీఓలను 3964 మంది సిబ్బందిని ఎన్నికల విధులకు కేటాయిస్తామన్నారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం 20 శాతం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. జిల్లాలో మొత్తం 991 మంది ప్రిసైడింగ్ అధికారులు, 991 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 1982 మంది ఓపీఓలను పారదర్శకంగా ఎన్ఐసీ హైదరాబాద్ వారు రూపొందించిన సాఫ్ట్‌వేర్ వినియోగిస్తూ ఆన్‌లైన్‌లో రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశామని కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ జాకీర్ అలీ, మ్యాన్‌పవర్ నూడల్ అధికారికార్తీక్ కుమార్, ఈడియంనరేష్, ఎన్ఐసీ కోఆర్డినేటర్ హర్షత్, సంబంధిత అధికారులు ఉన్నారు.

## సర్వధర్మ సమ్మేళనను విజయవంతం చేయండి

● సయ్యద్ జలాల్ హుస్సేన్ అప్రాపి


కొల్లంపల్లి దర్గా


సయ్యద్ జలాల్ హుస్సేన్ అప్రాపి

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు18 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలోని ఆధ్యాత్మికతకు ప్రతీకైన కొల్లంపల్లి దర్గాలోని దర్గా హజ్రత్ సయ్యద్ షా అహ్మద్ ఖతాల్ హుస్సేని 549వ ఉర్సు సందర్భంగా ఈనెల 19వ తేదీన సర్వధర్మ సమ్మేళనము కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వహణ అధ్యక్షులు సయ్యద్‌జలాల్ హుస్సేని అష్రఫి తెలిపారు. కార్యక్రమానికి అన్నిమతాల పెద్దలు, గురువులు, పండితులు, సామాజిక రాజకీయ పెద్దలు హాజరుతారని కార్యక్రమంతో పాటు 20వ తేదీన గంధము కార్యక్రమం 21న ఫాతియా జియారత్ నిర్వహిస్తున్నామని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని ఆహ్వానితులు సలీం అడ్వకేట్ షఫీ చాంద్ జాఫరన తాజ్‌తచ చంద్‌లు ఈ సందర్భంగా తెలిపారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు


విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**ఉట్కూర్, నవంబరు18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నిడుగుర్తి ప్రాథమికోన్నత పాఠశాలలో ఆర్‌బిఎస్‌కె ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు విద్యార్థులకు ఆరోగ్య సంబంధ విషయంలో తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రస్తుత వాతావరణంలో సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఉదయంపూట టిఫిన్ ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులతో పాటు వైద్యులు రామకృష్ణారెడ్డి, సంతోషిని, ఎఎన్ఎంలు వెంకటలక్ష్మి, ఉపాధ్యాయ బృందం వెంకటప్ప, సలాం, సునిత,సుజాత, లియాఖత్‌అలీ, ఆంజనేయులు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పిల్లల భద్రతే భవితకు రక్షణ



**ఉట్కూర్,నవంబరు 18 ప్రభాతవార్త:** పిల్లల భద్రతే భవితకు రక్షణ అని ఉట్కూర్ మండల పరిధిలోని చిన్నపొర్ల ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ శనివారం జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు అన్ని రకాల రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ సిద్ధప్ప, పాఠశాల ఉపాధ్యాయ బృందం నరసింహ రాయల్‌హన్న, కృష్ణమ్మ, భాస్కర్,శ్రీధర్,శ్రీకాంత్, సవంత, లక్ష్మణ్, రేవతి, అంబదాస్ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు 105 మంది పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కొత్తకోట, నవంబర్ 18,ప్రభాతవార్త:** కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ దారమోని నాగరాజు నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి హాజరయ్యారు.ముందుగా పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్,అయ్యన్న,అధికార ప్రతినిధి,గాడిల ప్రశాంత్,వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు,సుభాష్,శ్రీనుజి,రావుల గోపాల్ రెడ్డి,రావుల రఘువర్ధన్‌రెడ్డి,మాజీ సర్పంచి ఉప్పరి యాదయ్య,రావుల మురళీధర్ రెడ్డి ,హోటల్ రాజు,ధనుష్,సాయిలు,కుర్మయ్య,వడ్డే నాగరాజు,నక్కల చిన్న నర్సింహ,మొగులయ్య,బాబు,దారమోనినాగరాజు,బాలరాజు,డిసి రాములు, ఉప్పరిశ్రీను,రవీందర్‌గౌడ్,శ్రీరాములు,మహేష్,కిరణ్ పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో పార్టీలో చేరికలు

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 18,ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో ని మంత్రి నివాస గృహంలో శనివారం ఉదయం వనపర్తి మండలం అంజనగిరి గ్రామానికి 60 మంది గ్రామస్తులు నాయకులు చెన్న రాములు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ముందుగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,నాయకులు చెన్న రాములు,బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆల హ్యాట్రిక్ కొట్టేనా..?!

- బోణి కోసం జీఎంఆర్ ఆరాటం
- ప్రాబవం కోసం కొండా పోరాటం
- త్రిముఖ పోటీలో గెలుపెవరికి..?
- ఉత్కంఠగా దేవరకద్ర అసెంబ్లీ స్థానం

**భూత్పూర్,నవంబర్ 18,ప్రభాతవార్త:** ఒ వైపు హ్యాట్రిక్ సాధించాలనే తాపత్రయం..మరో వైపు బోణి కొట్టాలనే ఆరాటం..ఇంకో వైపు గట్టి పోటీనిచ్చి తన ప్రాభవాన్ని చాటుకునేందుకు పోరాటం వెరసి జిల్లాలోనే ఎంతో ఆసక్తికరంగా మారిన దేవరకద్ర అసెంబ్లీ స్థానం.ఇక అభ్యర్థుల విషయానికొస్తే రెండు మార్లు విజయం సాధించి ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలనే తాపత్రయంతో అధికార పార్టీ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఎలాగైనా గెలిచితీరాలనే కసితో కదనరంగంలో కాలు దువ్వుతున్నారు.కరడుగట్టిన కాంగ్రెస్ నాయకుల్ని సైతం ఆపరేషన్ ఆకర్ష క్‌తో తన పార్టీలో చేర్చుకుని స్థానిక నేతలతో ప్రజల ముందుకు సాగిపోతున్నారు.రెండు మార్లు అవలీలగా విజయం సాధించిన ఆల ఈ మారు చమటోడ్చి కష్టపడాల్సిన అవసరమేర్పడింది.ప్రచారంలో ఈ సారి తన కుటుంబీకుల్ని సైతం రంగంలో దించారు. ఇందుకు ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థి జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) అంతే రీతిన అధికార పార్టీనెదుర్కొనేందుకు చేస్తున్న విశ్వప్రయత్నాలేనని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.ఈ సారి ఎన్నికల్లో గెలుసెవరికి అంత సునాయాసం కాదని పలువురు భావిస్తున్నారు.కారుకు కంచుకోటలా ఉంటూ వస్తున్న దేవరకద్ర కోటలో కాంగ్రెస్ పాగా వేసేందుకు జీఎంఆర్ సాగిస్తున్న విశ్వప్రయత్నాలే ప్రధాన కారణాలని పలువురు రాజకీయ పరిశీలకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.అధికార పార్టీ బీఆర్ఎస్‌కు ధీటుగా కాంగ్రెస్ అభ్యర్థి జీఎంఆర్ సాగిపోతున్నారని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్,రాయితీలు-సబ్సిడీలు,బీమా పథకాలతో బీఆర్ఎస్ తమ ప్రచారాస్త్రాలుగా వినియోగిస్తూ ఓటర్ దేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. రు.12 వందలున్న ఎల్‌పిజీ సిలెండర్ ధరను కాంగ్రెస్ రు.ఐదొందలకు పొడగా, కేవలం రు.నాలుగొందలకే అందిస్తామని అధికార పార్టీ బీఆర్ఎస్ రాయితీలు ప్రకటిస్తున్నాయి.ఎన్నికల ముందు ఆయా పార్టీలు జారీ చేస్తున్న మ్యానిఫెస్టోలు,ప్రకటిస్తున్న పథకాలు ఒక్కింతకు సామాన్యులకు మేలే చేస్తున్నాయని పలువురు భావిస్తున్నారు.ఇక బీజేపీ అభ్యర్థి కొండా ప్రశాంత్‌రెడ్డి కూడా తనదైన శైలిలో అధికార,ప్రతిపక్ష పార్టీలను ఢీకొట్టేందుకు గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు.చివరి నిమిషంలో బీజేపీ నుంచి టికెట్ తెచ్చుకున్న కొండా సీనియర్లతో సమాలోచనలు జరిపి అసెంబ్లీ రణరంగంలో ముందుకు సాగేందుకు తన వంతు పోరాటం సాగిస్తున్నారు. ఏదేమైనా దేవరకద్ర అసెంబ్లీ బరిలో ప్రధాన పోటీదారులైన ముక్కోణపు పోరులో గెలుపెవరిని వరిస్తుందో వేచిచూడాల్సిందే.

# పిల్లల భద్రత మనందరి బాధ్యత

● ప్రధానోపాధ్యాయులు గోపాల్‌రెడ్డి


తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు గోపాల్‌రెడ్డి

**మక్తల్,నవంబరు 18 ప్రభాతవార్త:** తెలంగాణ విద్యాశాఖ జిల్లా విద్యాశాఖ ఆదేశానుసారం ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం (పిటిఎం) శనివారం మక్తల్ మండలం, ప్రాథమికోన్నత పాఠశాల దాసర్‌దొడ్డిలో నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశిస్తూ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈనెల బాలల దినోత్సవం జరుపుకునే నెల అవ్వడంచే తెలంగాణ విద్యాశాఖ నవంబర్ 14 నుండి 20 వరకు వారం రోజులు పిల్లల భద్రతా వారంగా జరుపుకోవాలని సూచించిన విషయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లల భద్రత అంటే ఏమిటి? అది కల్పించడంలో మన పాత్రను తెలుసుకునే ప్రయత్నం చేద్దామని ఆయన తల్లిదండ్రులతో అన్నారు. పోస్టర్ సహాయంతో అందులోని సూచనలను, సలహాలను తల్లిదండ్రులతో పంచుకున్నారు. పిల్లల భద్రత మన బాధ్యత అంశానికి సంబంధించి తల్లిదండ్రులకు ఏవైనా ప్రశ్నలు, సందేహాలు ఉన్నట్లయితే ఈ సమావేశాన్ని సద్వినియోగం చేసుకుని, అనుమానాలకు నివృత్తి చేసుకోవాలని కోరారు. పిల్లల భద్రత గురించి కొన్ని విషయాలు తెలుసుకున్నాం కాబట్టి వారికి ఒక సురక్షితమైన వాతావరణాన్ని నిర్మిద్దామని ప్రతిజ్ఞ చేద్దామని ప్రధానోపాధ్యాయులు గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతోపిల్లల భద్రత కోసం పాటుపడతాను, వారు ఎదగడానికి సురక్షితమైన వాతావరణాన్ని నిర్మించే ప్రయత్నం చేస్తామని ప్రమాణం చేయించారు. సమావేశంలో ఎస్ఎంసి ఛైర్మన్ సుజాత దేవేంద్రమ్మ, ఉపాధ్యాయ బృందం విధూర్‌కుమార్, రవిందర్‌రెడ్డి, మారుతి రామ్‌కిరణ్, వరుణ్‌కుమార్, మహేశ్వరిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హొదా

**మాజీ మంత్రి, ఏఐసిసి కార్యదర్శి క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు చిన్నారెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 18,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హొదా కల్పిస్తుందని మాజీ మంత్రి,ఏఐసిసి కార్యదర్శి క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు చిన్నారెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ మొట్టమొదటగా వనపర్తి జిల్లా కేంద్రంలోని ఏఐసిసి కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి.తూడి మేఘారెడ్డితో కలిసి ఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ విడుదల చేసిన మేని ఫెస్టో తరువాత తెలంగాణ రాష్ట్రంలో రెండు శాతం ఓటింగ్ కాంగ్రెస్ కు పెరిగిందని విశ్లేషకులు పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఢిల్లీ విద్యా విధానాన్ని,కేరళ వైద్య విధానాన్ని,చతిస్ఘడ్ వ్యవసాయ విధానాన్ని అమలు పర్చరున్నట్లు వెల్లడించారు.రైతు అభ్యున్నతికి పాటుపడుతున్నామని చెబుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు.విద్యాపరంగా రాష్ట్రవ్యాప్తంగా 6000 గ్రామాలలో పాఠశాలలను మూయించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగ కల్పనతో పాటు 25 వేల ఉపాధ్యాయ పోస్టులకు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు.ఉపాధ్యాయులకు పాత పింఛన్ విధానాన్ని కొనసాగిస్తామని, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాతో పాటు వారికి కావలసిన అన్ని సదుపాయాలను కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అబ్జర్వల్ బివి.మోహన్,మంజుల,సునీత,చంద్రశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,జెడ్పిటిసి రాజేంద్ర ప్రసాద్ యాదవ్,యూత్ అధ్యక్షుడు దివాకర్,మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, ఎన్ఐయుఎస్ అధ్యక్షులు రోహిత్,పిసిసి సభ్యుడు కిరణ్ కుమార్, మండలాల అధ్యక్షులు,ముఖ్య నాయకులు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎబివిపి ఆధ్వర్యంలో ఝాన్సిలక్ష్మిబాయి జయంతి

- దేశంకోసం ప్రాణాన్ని సైతం త్యాగం చేసిన గొప్ప వనిత ఝాన్సి లక్ష్మిబాయి
- చిన్నతనం నుండే విద్యార్థులు జాతీయవాదాన్ని అలర్చుకోవాలి
- జాతి విద్రోహ శక్తులను ఎదుర్కొనేందుకు సన్నద్ధం కావాలి
- ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్‌కుమార్



**మక్తల్,నవంబరు 18 ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక మక్తల్ పట్టణంలోని ఎఆర్ఎం ఫంక్షన్ హాల్‌లో వీర నారి ఝాన్సిలక్ష్మిబాయి జయంతి సందర్భంగా స్త్రీ శక్తి దివాస్ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఝాన్సి లక్ష్మీబాయి చిత్రపటానికి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ముఖ్య వక్తగా విచ్చేసిన శేషమ్మ మాట్లాడుతూ ప్రపంచంగర్వించదగ్గ గొప్ప వీరవనిత మొట్టమొదటి భారతదేశ స్వాతంత్ర్య సమరయోధురాలు లక్ష్మిబాయి అన్నారు. దేశభక్తి సామజిక చైతన్యం స్వాభిమానం సాధికారత ఏకైక లక్ష్యంగా ముందుకు సాగి యావత్ భారతావని బానిస సంకెళ్లు తెంచడానికి ప్రతి భారతీయుడిని స్వాతంత్రోద్యమ సంగ్రామంలో సైనికుడిగా మారి పోరాడే స్ఫూర్తినిచ్చిన మహనీయురాలు రాణి లక్ష్మిబాయి అని కొనియాడారు. అలాంటి మహానుభావురాలిని నేటితరం బాలికలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థినిలు చిన్నతనం నుండే దేశభక్తి కలిగి ఉండాలని ఒక నిర్దిష్టమైన లక్ష్యం కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. కుటుంబ భవిష్యత్తుతో పాటు దేశ భవిష్యత్తు కూడా మహిళల పైనే ఉన్నదని అలాంటి మహిళలు దేశంలో జరుగుతున్న ప్రతి అంశం పట్ల అవగహన కలిగి ఉండాలని అన్నారు. అన్ని రంగాల్లో రాణించేలా ప్రయత్నం చేయాలని అన్నారు. నిరంతరం విద్యార్థులలో జాతీయ భావాలను రేకెత్తించేందుకై 75 సంవత్సరాలుగా ఎబివిపి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.ఇటీవల చట్టసభల్లో మహిళా బిల్లు ప్రవేశపెట్టడం కూడా ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని రాబోయే రోజుల్లో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు సైతం దేశ రాజకీయాల్లో సైతం ప్రవేశించి జాతీయ వాదానికి మద్దతుగా నిలబడి దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు ఆంజనేయులురెడ్డి, కార్యదర్శి వంశీ, శరణ్, వినయ్, నిహాల్, నిచల్, నరేష్ పాల్గొన్నారు.

## గుర్రంపల్లి లక్ష్మమ్మ జాతర



**ధరూర్ నవంబర్ 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుర్రంపల్లి గ్రామంలో జరుగుతున్న లక్ష్మమ్మ జాతరలో పాల్గొని లక్ష్మమ్మ అమ్మవారినీ దర్శించుకున్నారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల లక్ష్మిదేవి, మధుసూధన్ బాబు, ఆలూరు ప్రకాష్ గౌడ్, ఆంజనేయులు, రాజారెడ్డి, గుర్రంపల్లి ఆంజనేయులు, జాకీర్, శ్రీకాంత్ రెడ్డి, పరుశ, ఆనంద్ గౌడ్, కుర్వ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## జిల్లాలో 100 శాతం పోలింగ్ నిర్వహించాలి

**-అదనపు కలెక్టర్ కె.సీతారామారావు**




ఈవీఎం, వీవీప్యాట్స్‌ను పంపిణీ చేస్తున్న మరియు సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కె.సీతారామారావు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 18 ప్రభాతవార్త:** జిల్లాలో 2023 సాధారణ ఎన్నికులను పకడ్బందిగా నిర్వహించేందుకు అచలపక్ష పార్టీల నేతలు, ప్రజలు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.సీతారామారావు అన్నారు. శనివారం జాయింట్ కలెక్టర్ వీసీ సమావేశం హాల్‌లో ఏర్పాటు చేసిన అచల పక్ష పార్టీల నేతలతో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో ఈ నెల 30న పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళీకరణ సజావుగా కొనసాగేందుకు సన్నదమయ్యాయని చెప్పారు. శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా ప్రతినిధులను ఎంపిక చేసుకునేందుకు ఓటర్లు ముందుకు రావాలని తెలిపారు. జిల్లాలో 100 శాతం పోలింగ్ నిర్వహించాలని, అనంతరం ఈవీఎం, వీవీప్యాట్స్ స్టోరేజ్ భవనంను పరిశీలించారు. బీఆర్ఎస్ పార్టీ వెంకటయ్య, సీపీఐ పార్టీ శివశంకర్, బీఎస్పీ పార్టీ రామకృష్ణ, టీడీపీ పార్టీ బాలకృష్ణ, వైఎస్సార్‌టీపీ యండి.హుస్సేన్‌ల ఆధ్వర్యంలో ఈవీఎం, వీవీప్యాట్స్ స్టోరేజ్ డోర్ తెరిపించారు. అచ్చంపేట నియోజకవర్గం ఆక్సలరీ పోలింగ్ స్టేషన్స్‌కు 11 కంట్రోల్ యూనిట్లను పంపిణీ చేశారు. అదే విధంగా 11 ఈవీఎం బ్యాలెట్ యూనిట్ బాక్స్‌లు, 13 వీవీప్యాట్స్‌లను మంజూరు చేశారు. కార్యక్రమంలో ఎన్నికల సూపరింటెండెంట్ జాకీర్ అలీ, అమ్రాబాద్ తహసీల్దార్ శ్రీకాంత్, అచ్చంపేట డీటీ అశోక్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం చివరి పంట వరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది


వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపిఎం బుచ్చయ్య, ఏఈఓ రజిత

**వీపనగండ్ల,నవంబర్ 18,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని పుల్గర్ చర్ల,కల్వరాల,వీపనగండ్ల గ్రామాలలో మండల మహిళా సమాఖ్య (ఐకెపి) ఆధ్వర్యంలో వానకాలం ఖరీఫ్ పంట వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఏ.పి.ఎం బుచ్చయ్య, ఏ.ఈ.ఓ,రజిత వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ...రైతులకు వరి మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యం అయితే 2203/ రూపాయలు,బి గ్రేడ్ వరి ధాన్యం అయితే 2183/ రూపాయలు రైతులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలోని జమ అవుతాయని వారు అన్నారు.రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో సిసి వీరయ్య బుక్ కీపర్ బాలిశ్వరయ్య,మండల మహిళా సమైక్య నాయకురాలు ఎల్లయ్య,చిన్నమ్మ,హమాలీ యూనియన్ నాయకులు,మీసాల శీను,చాపల రాజు,కృష్ణ,నారాయణ రెడ్డి,నక్క విష్ణు,దయ్యపు రాముడు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల లక్ష్య సాధనకు కృషి చేయాలి


కాంప్లెక్స్ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా డిఆర్పీ రత్నశేఖర్

**లింగాల,నవంబరు 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అంబట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ సబ్జెక్టుపై కాంప్లెక్స్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కాంప్లెక్స్ సమావేశానికి జిల్లా డిఆర్పి రత్నశేఖర్ హాజరయ్యారు. సమావేశంలో పాఠశాలలో విద్యార్థుల ప్రగతి మాదిరి పాఠ్యబోధన ప్రశ్నా పత్రాల తయారీ లర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం ఉన్నతి గురించి చర్చించారు. అదేవిధంగా 10వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత, లక్ష్య సాధన గురించి వివిధ రకాల ప్రయోగాలు మొదలగు ప్రదర్శన అంశాలపై చర్చించారు. ఈ కాంప్లెక్స్ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు తాహెర్‌పాషా, సబ్జెక్టు ఆర్‌పి సుబ్బయ్య, సిఆర్పీ విష్ణు, ఉపాధ్యాయులు అరవింద్, మాధవరెడ్డి, విక్రమ్, రామచంద్రం, అంజిలాల్, గోపాల్ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 18 ప్రభాతవార్త:** జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు సంజయ్‌కుమార్ మిశ్రా శనివారం జడ్చర్లలోని కావేరమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అంతేకాక పాఠశాల విద్యార్థులతో ముఖాముఖ మాట్లాడుతూ ఓటరు అవగాహనపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వారి ఇళ్లల్లో ఉండే 18 సంవత్సరాల పైబడిన ఓటర్లు ఓటువేసే విషయమై, నవంబర్ 30వ తేదీ పోలింగ్ ఉన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అంతేకాక నవంబర్ 30వ తేదీన నిర్వహిస్తున్న పోలింగ్‌లో 18 సంవత్సరాల పైబడి ఉన్న వారందరు వారి ఓటుహక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.

## బిఆర్ఎస్ పార్టీలో వలసల జోరు...

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 18,ప్రభాతవార్త :** నియోజకవర్గంలో నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను చూసి ప్రతిపక్షాల పార్టీల నుండి నాయకులు స్వచ్ఛందంగా వచ్చి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి అన్నారు.శనివారం జిల్లా కేంద్రం లోని ఎన్టీఆర్ కాలనీ 26వ వార్డులో బిజెపి పార్టీ మహిళా మోర్చా వనపర్తి జిల్లా కార్యదర్శి పగిడాల పద్మమ్మ బిజెపి పట్టణ ప్రధానకార్యదర్శి పెద్దపులి కిరణ్ కుమార్ 100 మంది మహిళలు,యువకులు మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతమ్మ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గెలుపు కోసం మేము అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,కౌన్సిలర్ జంపన్న యాదవ్ జిల్లా కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల భాగ్యజంపన్న యాదవ్ సాయి లీల లీలావతి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు

- నేడు ఉద్దాల మహోత్సవం
- లక్షలాదిగా తరలిరానున్న భక్తులు
- 200ల మంది పోలీసుల బందోబస్తు
- ఉత్సవానికి సర్వం సన్నద్ధం

**చిన్నచింతకుంట,నవంబరు 18 ప్రభాతవార్త:** శ్రీకురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన ఉద్దాల ఉత్సవం నేడు జరగనుంది. తిరుమలలోని శ్రీ వెంకటేశ్వరుని ప్రతిరూపమైన శ్రీ కురుమూర్తి స్వామి ఉద్దాల వేడుకలు చిన్నచింతకుంట మండలం చిన్న వడ్డెమాన్ గ్రామం నుంచి ప్రారంభం కానున్నాయి. సంస్థానాధీశుల కాలం నాటి సాంప్రదాయం ప్రకారం గ్రామంలోని ఉద్దాల కర్మాగారంలో అమావాస్య రోజు రాత్రి గంగాపూజ అనంతరం స్వామివారి పాదరక్షల తయారీ దళితులు మొదలుపెడతారు. ఉద్దాల మండపంలో పరిచిన ఊకచెట్టువాగు ఇసుకపై అర్ధరాత్రి దాటిన అనంతరం కురుమూర్తిస్వామి, పద్మావతి దేవి అమ్మవార్ల పాదాల గుర్తులకు అనుగుణంగా పాదుకల తయారీ ప్రారంభమవుతుందని పల్లె ప్రజల్లో చారిత్రక కథనం ఉంది. పద్మావతి సమేతంగా కుబేరుని అప్పు తీర్చలేక తిరుమల వీడి కృష్ణానది తీరం చేరిన శ్రీ వెంకటేశ్వరుడు కృష్ణానదిలో సేదతీరిన అనంతరం స్మామివారి పాదాలు కందిపోకుండా కృష్ణవేణి పాదుకలు బహూకరించిందని ఆ పాదుకలనే ఉద్దాల ఉత్సవంలో ఊరేగిస్తారని మరొక కథనం. చిన్న వడ్డెమాన్ గ్రామంలో రాయలసీమ ప్రాంతం నుంచి సమకూర్చుకున్న ఆవు చర్మంతో చర్మకారులు వారం రోజులపాటు శ్రమించి స్వామివారి పాదుకలను తయారు చేస్తారు. పాదరక్షల తయారీ సందర్భంగా దళితులు ఏడు రోజులపాటు నియమ నిష్టలతో స్వామివారి ఉద్దాల కర్మాగారంలోనినే నివాసముంటారు. ఉద్దాల తయారీలో చిన్న వడ్డెమాన్ గ్రామంలో 60 దళిత కుటుంబాలకు చెందిన వారు పాల్గొంటారు. కార్తీకమాసం నుంచి ఏడు రోజులపాటు నియమ



స్వామివారి ఉద్దాల మంటపం

నిష్టలతో ఒంటిపూట భోజనం చేస్తూ పాదుకలను తయారు చేస్తారు. పాదుకలకు ఆవుచర్మం, వన్నెలాకు,తగురం, పచ్చపూసలు, టెన్‌పోగులు, తగ్గి,వైనం, రేషం, పట్టు తదితర వాటితో తయారు చేస్తారు. సప్తమినాడు ఈ పాదుకలను ఊరేగింపుగా కురుమూర్తి గిరులకు చేరుస్తారు.

**అప్పంపల్లి నుంచి తలియ కుండ:** అప్పంపల్లి గ్రామంలో కుమ్మరులు నియమ నిష్టలతో తలియ కుండను తయారు చేసి ఊరేగింపుగా వడ్డెమాన్ లోని ఉద్దాల కర్మాగారానికి చేర్చుతారు.

**పల్లమర్రి నుంచి చాట రాక:** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో కుల వృత్తులకు అవకాశం దక్కింది.స్వామివారి పాదుకలను ఉంచేందుకు చాటను పల్లమర్రి గ్రామంలోని మేదరులు నియమ నిష్టలతో తయారు చేస్తారు. ఉద్దాల ఉత్సవం రోజున మొదటగా పల్లమరిలోని చాటను ఊరేగింపుగా ఉద్దాల కర్మాగారానికి చేర్చుతారు. ఆ చాటలోనే స్వామివారి పాదుకలను ఉంచుతారు.

**200ల మంది పోలీసులతో బందోబస్తు:** శ్రీకురుమూర్తిస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉద్దాల మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు 200 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు భూత్పూర్ సిఐ రామకృష్ణ తెలిపారు. ఈ ఉద్దాల ఉత్సవంలో బందోబస్తుగాను ఇద్దరు డిఎస్పీలు, ఐదు మంది సిఐలు, 20 మంది ఎస్సైలు, 180 మంది పోలీసులు పాల్గొంటారని ఆయన తెలిపారు. జాతరలో 80 సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

**ఉత్సవానికి సర్వం సిద్ధం:** స్వామివారి జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేపట్టినట్లు ఆలయ ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, చైర్మన్ ప్రతాప్‌రెడ్డిలు తెలిపారు.



స్వామివారి పాదుకలు తయారు చేస్తున్న దృశ్యం

## స్వర్ణకాంతులతో కాంచన గుహ

### వైభవంగా అలంకారోత్సవం



స్వామివారి ఆభరణాలను ఊరేగింపుగా కొండపైకి తీసుకొస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట,నవంబరు 18 ప్రభాతవార్త:** పల్లె ప్రజల ఆరాధ్యదైవం అమ్మాపురం శ్రీ కురుమూర్తి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం స్వామివారి అలంకారోత్సవం చూడముచ్చటగా జరిగింది. వనపర్తి జిల్లా ఆత్మకూరులోని ఎస్‌బిఐలో భద్రపరిచిన స్వామివారి ఆభరణాలకు గాడి వంశీయులు తొలిపూజలు నిర్వహించిన అనంతరం అక్కడి నుండి ఊరేగింపుగా మదనపురం మండలం కొత్తపల్లి, దుప్పల్లి గ్రామాల మీదుగా అమ్మాపూర్‌లోకి ఆభరణాలు రాగానే ముక్కెర వంశీయులైన రాజా రాం భూపాల్ స్వాగతం పలికారు. ఆభరణాలను తన స్వగృహానికి చేర్చారు. అక్కడ ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆభరణాలకు కర్ణాటక రాష్ట్రం కోలార్ ఎంపి మునిస్వామి, జడ్పీ ఛైర్ పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి.మధుసూదన్‌రెడ్డి, మక్తల్, దేవరకద్ర బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థులుజలంధర్‌రెడ్డి, కొండ ప్రశాంత్‌రెడ్డి, ఆలయ ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డిలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఆభరణాలను భక్తులు దర్శించుకున్నారు. అక్కడి నుంచి నంబి వంశీయులు స్వామివారి ఆభరణాలు పెట్టెను తలపై ఉంచుకుని కాలినడకన బ్యాండ్ మేళాలు, భక్తుల గోవింద నామస్మరణ నడుమ స్వామివారి ఆభరణాలను కొండపైకి చేర్చారు. అక్కడ అధికారులు స్వామివారి ఆభరణాల పెట్టెను తెరిచి ఒక్కొక్క ఆభరణాన్ని లెక్కించి ఆలయ ప్రధాన అర్చకులు వెంకటేశ్వరాచార్యులకు అప్పజెప్పారు. అనంతరం ఆలయ అర్చకులు శ్రీ కురుమూర్తి స్వామికి బంగారు ఆభరణాలు అలంకరించడంతో కాంచన గుహ స్వర్ణకాంతులతో పులకరించింది. సువర్ణ భూషితుడైన శ్రీ కురుమూర్తి స్వామిని కనులారా వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. స్వామివారి ఆభరణాల ఊరేగింపుకు సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



స్వామివారి ఆభరణాలను అందజేస్తున్న దృశ్యం

# మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో ప్రభుత్వ నిర్లక్ష్యం

- కెసిఆర్ నియంత పాలనలో బడుగు వర్గాలకు అవకాశాలు ఉండవు
- అలంపూర్‌లో జెండా మోయని వారికి బిఆర్‌ఎస్ టికెట్
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత, మాజీ ఎంపి మంద జగన్నాథం

**ఇటిక్యాల,నవంబరు 18 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నియంతలా మారిపోయారని బిఆర్‌ఎస్ పార్టీలో బడుగు బలహీన వర్గాలకు చోటు ఉండదని అంబేద్కర్ ఆశయాలు నెరవేరడం లేదని మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణం ఇసుకలో నిర్మించి ప్రాజెక్టుపై ప్రజల్లో భయాందోళనలు కలుగుతున్నాయని అలంపూర్ నియోజకవర్గం నుండి ఉద్యమంలో పార్టీ జెండా మోయని వారికి టికెట్ ఇచ్చి తమకు కెసిఆర్ అన్యాయం చేశారని మంద జగన్నాథం మండిపడ్డారు. బిఆర్‌ఎస్ పార్టీపై అసంతృప్తిగా ఉన్న మాజీ ఎంపి మంద జగన్నాథం పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం కాంగ్రెస్ పార్టీలోకి చేరగా శనివారం హైదరాబాద్ నుండి సొంత గ్రామం కొండేరుకు చేరుకోగా మొదటగా బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు బీచుపల్లిలో ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు ఆయన సొంత గ్రామం కొండేరు వరకు కార్ల ద్వారా ర్యాలీ నిర్వహించగా మాజీ ఎంపి మంద జగన్నాథం ఆయన తనయుడు మంద శ్రీనాథ్, తన నాయకులు ఓపెన్ టాప్ జీప్‌పై ప్రజలకు అభివాదం చేస్తూ కొండేరుకు చేరుకున్నారు. అనంతరం అలంపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్, అలంపూర్ మరో మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత, మాజీ ఎంపి మంద జగన్నాథం మాట్లాడుతూ 65 సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సోనియాగాంధీ ముందుకు వచ్చి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని కానీ రాష్ట్రంలో సీనియర్ ఉద్యమకారుల త్యాగాలు వృధా అయిపోయాయని తాను తెలంగాణ ఉద్యమ సమయంలో మనగుండె ఆపరేషన్ చేయించుకున్న బిల్లు పాస్ అవుతున్న సమయంలో సీమాంధ్ర ఎంపిలతో పోరాడినట్లు వివరించారు. అదేవిధంగా అలంపూర్ నియోజకవర్గంలో ఉద్యమ కాలంలో అప్పటి టిఆర్‌ఎస్ పార్టీని బలోపేతం చేశామని 2018 ఎన్నికల్లో తమ కుటుంబానికి కూడా కెసిఆర్ టికెట్ ఇవ్వలేదని ఆరోపించారు. అంతేకాక అలంపూర్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లోకూడా తమకు ఒకసారి కెసిఆర్ మోసంచేసి జెండా మోయని వారికి ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి మద్దతుదారుడికి టికెట్ ఇచ్చారని తనలాంటి సీనియర్ నాయకునికి అన్యాయం చేశారని అందుకే పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఉద్యమ కాలంలో కూడా మహబూబ్‌నగర్ జిల్లా నుండి ఎంపిలుగా కెసిఆర్ తాను ఉన్నామని అందరము కలిసి ఉద్యమాలు చేశామని అలాగే ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఎంపిగా పని చేసిన సీనియర్ నాయకుడిగా గుర్తింపు ఉన్న కెసిఆర్‌ను కలవడానికి సమయం ఇచ్చేవారు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి మంద జగన్నాథం

కాదని విమర్శించారు. రాజ్యసభ సీట్లలో కూడా ధనవంతులకే కెసిఆర్ ఇస్తారని ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడిన తమ కుటుంబాన్ని కెసిఆర్ అన్యాయం చేశారని ఆరోపించారు. నిజానికి తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలువురు ముఖ్యమంత్రులను దగ్గరగా ఉండి చూశానని వారి ప్రభుత్వంలో మేము అవమానాలకు గురి కాలేదని గుర్తు చేశారు. అంతేకాక కెసిఆర్ చెబుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు ఎంత మందికి కల్పించారో అలాగే పారిశ్రామిక పెట్టుబడులను తీసుకొచ్చారో ప్రభుత్వం స్పష్టం చేయడం లేదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల నివేదిక సర్వే ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో ఐదవ స్థానంలో ఉందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం నియంత పాలనలా మారిపోయిందని అంబేద్కర్ ఆశయాలు అమలు కావడం లేదని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని విమర్శించారు. ఎన్నికలలో తీసుకువచ్చిన మేనిఫెస్టో అన్ని వర్గాల వారికి అండదండగా ఉండేలా రూపకల్పన చేశారని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, మంద శ్రీనాథ్, ఇస్మాయిల్, సోమనాద్రి, మద్దిలేటి, అంజి, నీలి శ్రీనివాసులు, వెంకటేష్ యాదవ్, జోగులరవి, రుక్మానందరెడ్డి, జయచంద్రారెడ్డి, ఏకాంత్, రఘు, నాగభూషణం, ఆయా గ్రామాల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు ఓటుహక్కును వినియోగించుకోవాలి



**గద్వాల ప్రతినిధి నవంబర్18 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ రితిరాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గద్వాల్ రూరల్ ఎస్సై ఆనంద్ అధ్వర్యంలో సిఏపీఎఫ్ కేంద్ర బలగాలు, పోలీస్ కళా బృందం సభ్యులతో కలిసి క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్న గ్రామాలు అయిన పుదురు, అనంతపూర్ గ్రామాలలో, గద్వాల్ టౌన్ ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో గద్వాల్ టౌన్ మోహిన్ మల్ల కాలనీలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ అనంతరము ఆయా గ్రామాలలో, గద్వాల్ టౌన్‌లో పోలీస్ కళాబృందం ద్వారా ప్రజలకు సి విజిల్ యాప్ గురించి యువకులకు ఎన్నికల కోడ్ నియామాలు, ఓటు హక్కును ఏలాంటి ప్రలోబాలకి లోనూ కాకుండా వినియోగించుకోవడంపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సైలు మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన జరుగబోయే శాసన సభ ఎన్నికలను గ్రామాలలో ఫ్రీ అండ్ ఫేర్ గా జరిగేందుకు ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గ్రామ ప్రజలందరూ ఎన్నికల కోడ్ నియమావళిని పాటించాలని, గ్రామంలో ప్రశాంత వాతావరణంలో ఓటు ఉన్న ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రలోబాలకు లోనూ కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఎవరైనా గొడవలు సృష్టించిన, సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో ఎవరైనా ప్రశాంత వాతావరణంను చెడగొట్టి గొడవలు సృష్టించే వారిపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎవరైనా గ్రామంలో ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి నగదు, మద్యం, కానుకలను బహుమతుల రూపంలో ప్రలోబపెట్టడం, భయాభ్రాంతులకు గురి చేయడం, ఆస్తులను ధ్వంసం చేయటం, గడవలు సృష్టించడం వంటివి చేస్తే పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అలాగే వాటిని ప్రజలు పోటో, విడియోస్ తీసి తమ మొబైల్స్‌లలో ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకున్న సి విజిల్ యాప్‌లో అప్లోడ్ చేసి పిర్యాదు చేస్తే సంభందిత అధికారులు 100 నిమిషాల లోపు చర్యలు తీసుకుంటారని అన్నారు. కళా బృందం సభ్యులు మాట్లాడుతూ విలువైనా ఓటును ఎవ్వరు కూడ డబ్బులకు, మద్యానికి, ఇతర కానుకలకు ఆశపడి అమ్ముకోవద్దని, ఎవరైనా ఓటు వేయమని ప్రలోబాలకు గురి చేస్తే పోలీసులకు గానీ, లేదా సంబంధిత పోటోలు, వీడియోలు సి విజిల్‌యాప్ లో అప్లోడ్ చేస్తే సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారని అవగాహన కల్పించారు. ఓటు యొక్క ప్రాముఖ్యతని గూర్చి పాట రూపంలో ప్రజలకు అవగాహనకల్పించడం జరిగింది.అలాగే రైతులు,ఇర వ్యాపారాలు చేసే వారు ఏవరు కూడ 50 వేల కు మించి నగదు గాని, బంగారం గాని రవాణా చేస్తే వారికి సంభందించిన రశీదులు, సెల్స్ బిల్లులు తమ వెంటఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాలు ,కళా బృందం సభ్యులు,హెడ్ కానిస్టేబుల్ రాదమ్మ, హన్మంతు, కృష్ణ, రామాంజనేయులు,సిబ్బందిపోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## వైభవంగా శ్రీకురుమూర్తి స్వామి పట్టు వస్త్రాల ఊరేగింపు

**అమరచింత,నవంబర్ 18,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా శ్రీ కురుమూర్తి స్వామికి అనావైతిగా అమరచింతపటానికి చెందిన పద్మశాలి కులస్తులు పది రోజులు ఉపవాస దీక్షలతో శ్రీ కురుమూర్తి స్వామికి ముగ్గం పై చేనేత పట్టు వస్త్రాలను తయారు చేశారు.శనివారం శ్రీ కురుమూర్తి స్వామి అలంకరణ మహోత్సవాల సందర్భంగా శ్రీ మార్కండేయ దేవాలయంలో పట్టు వస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మార్కండేయ దేవాలయం నుండి పట్టణ పుర వీధుల్లో భాజా భజంత్రీల మధ్య బాణాసంచ కాల్చుతూ అంగరంగ వైభవంగా శ్రీ కురుమూర్తి స్వామి పట్టు వస్త్రాల ఊరేగింపు నిర్వహించారు.శ్రీ కురుమూర్తి స్వామి పట్టు వస్త్రాల ను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి,పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్,మక్తల్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్ రెడ్డి,మక్తల్ కాంగ్రెస్ అభ్యర్థి వారిటి శ్రీహరి,ప్రముఖ చేనేత ఉత్పత్తి వ్యాపారస్తులు మహంకాళి శ్రీనివాసులు,వీరితోపాటు మీర్వరాజు,క్యామ భాస్కర్, నరాల నారాయణ,మహంకాళి విష్ణు,దేవరకొండ లచ్చన్న,అమరచింత పట్టణ ప్రజలు,భక్తులు భారీగా పాల్గొన్నారు.

## బిసి ముఖ్యమంత్రి కావాలంటే బిజెపికి ఓటేయండి : అమిత్‌షా



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా

**గద్వాల ప్రతినిధి నవంబర్ 18 ప్రభాతవార్త:** గద్వాల వచ్చే ఎన్నికలు తెలంగాణ భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలు అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తెలిపారు. అబద్ధపు మాటలతో సిఎం కెసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. గద్వాల బిజెపి విజయ సంకల్ప సభలో అమిత్‌షా ప్రసంగించారు.ఇచ్చిన హామిలను కెసీఆర్ నిలబెట్టుకోలేదని విమర్శించారు. తెలంగాణలో బిసిని ముఖ్యమంత్రిని చేస్తానని అమిత్ షా హామీ ఇచ్చారు. బిఆర్‌ఎస్ టైమ్ అయిపోయిందని, బిజెపి వచ్చే సమయం ఆసన్నమైందని జోస్యం చెప్పారు. బీఆర్‌ఎస్ కు బిఆర్ ఎస్ ఇచ్చే సమయం వచ్చిందని ఎద్దేవా చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని, బిసిలకు కాంగ్రెస్, బిఆర్‌ఎస్ అనుకున్న స్థాయిలో టికెట్లు ఇవ్వలేదని మండిపడ్డారు. బిసి సిఎం కావాలంటే బిజెపికి ఓటేయాలని సూచించారు. పెండింగ్ ప్రాజెక్టులను కెసిఆర్ పూర్తి చేయలేదని అమిత్ షా విమర్శించారు.నిరుద్యోగులను కెసిఆర్ మోసం చేశారని వియర్శించారు. జోగులాంబకు మోడీ వంద కోట్లు నిధులు విడుదల చేస్తే కెసిఆర్ వినియోగించలేదని ధ్వజమెత్తారు.



బిజెపి విజయ సంకల్ప సభకు హాజరైన ప్రజలు

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీ ప్రతినిధులు కృషి చేయాలి

◆సాధారణ ఎన్నికల పరిశీలకులు పి.వసంత కుమార్



**గద్వాల ప్రతినిధి నవంబర్18 ప్రభాతవార్త:** త్వరలో జరిగే శాసనసభ ఎన్నికలకు సంబంధించి బియు, సియు, వివి ప్యాట్‌ల రెండవ రాండమైజేషన్ ప్రక్రియజిల్లా సాదారణ ఎన్నికల పరిశీలకులు ఆద్వర్యంలో పూర్తి చేయడం జరిగింది. శనివారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్సు హాలు నందు సాధారణ ఎన్నికల పరిశీలకులు పి.వసంత కుమార్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో ఎన్నికలకు సంబంధించిన స్ట్రాంగు రూమ్ నందు ఉన్నటువంటి కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు, వివి ప్యాట్ల రెండవ రాండమైజేషన్ నిర్వహించారు. ప్రక్రియ పూర్తి చేసి స్క్రీన్ ద్వారా చూపించారు. మూడు రౌండ్లు పూర్తి చేసి కామిశానింగ్ తర్వాత ఫైనల్ చేస్తామన్నారు. జిల్లాలో రెండు నియోజకవర్గాలు గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలకు అల్లాట్ చేస్తామన్నారు. రెండవ రాండమైజేషన్ పూర్తి అయిన కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్ ల జాబితా రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేశారు. గద్వాల్ నియోజకవర్గానికి సంబంధించి 303పోలింగ్ స్టేషన్లకు 20 మంది అభ్యర్థులు ఉన్నందున ప్రతి పోలింగ్ స్టేషన్‌కు రెండు బియులు ఇవ్వడం జరుగుతుందన్నారు. బ్యాలెట్ యూనిట్లు, 378, కంట్రోల్ యూనిట్లు 378, వివిప్యాట్ 40శాతం రిసర్వర్‌తో 424, అలంపూర్ నియోజకవర్గానికి 290 పోలింగ్ స్టేషన్లకు గాను 13 మంది అభ్యర్థులు ఉన్నందున 362 బ్యాలెట్ యూనిట్లు, 362 కంట్రోల్ యూనిట్లు, 406 వివి ప్లాట్లు సీరియల్ నంబరు ప్రకారం కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రతి సెక్టోరియల్ అధికారికి పది పోలింగ్ స్టేషన్లు ఉంటాయని తెలిపారు. పోలింగ్ రోజు బ్యాలెట్ యూనిట్‌ల ద్వారా ఓటు వినియోగంపై ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల ద్వారా అవగాహనను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీ ప్రతినిధులు కృషి చేయాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు చీర్ల శ్రీనివాస్, అపూర్వ చౌహాన్, ఆర్‌డిఓ చంద్రకళ, సురేష్ రెండు నియోజకవర్గాలకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులలో సెక్టరియల్ అధికారులదే ముఖ్యపాత్ర

- గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి నవంబర్18 ప్రభాతవార్త:** ఎన్నికల విదులలో సెక్టరియాల్ అధికారులే ముఖ్య పాత్ర పోషించాల్సి ఉంటుందని, పోలింగ్ రోజు ఇవిఎం ల ద్వారా మాక్ పోల్ నిర్వహణ పై పూర్తి అవగాహన కలిపించు కోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శనివారం ఐడిఓసి సమావేశం హాలు నందు జిల్లాలో అలంపూర్, గద్వాల నియోజకవర్గాల అసెంబ్లీ ఎన్నికలలో పాల్గొనే సెక్టరియల్ అధికారులకు బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్‌లపై శిక్షణ, కమీషనింగ్ పిపిటి ద్వారా అవగాహన కల్పించారు. పోలింగ్ రోజు ఉదయం జరిగే మాక్ పోల్ నిర్వహణపై ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి అలంపూర్ నియోజకవర్గంలో 31 మంది సేక్టరియల్ అధికారులు ఉంటారని 13 మంది అభ్యర్థులకు ఒకే బ్యాలెట్ యూనిట్ ఉంటుందని, గద్వాల్ నియోజకవర్గంలో 35 మంది సేక్టరియల్ అధికారులు ఉంటారని, 20 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున రెండు బ్యాలెట్ యూనిట్ ఉంటాయని దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని ఫార్మాట్ లో నోట్ చేసుకోని పిఓ డైరీ రాసుకొని రిజిస్టర్ రాయాల్సి ఉంటుందని అన్నారు. ఓట్లు 0 ఉండాలి, వివి ప్యాట్ లో స్లిప్స్ కరెక్ట్ ఉండేటట్లు చూసుకోవాలన్నారు. పోలింగ్ నిర్వాహణపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) చీర్ల శ్రీనివాసులు, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్ ) అపూర్వ చౌహాన్, అలంపూర్ ఆర్ఓ డి చంద్రకళ సెక్టొరియాల్ అధికారులు పాల్గొన్నారు.



## కార్తీక మాసం రుద్రాభిషేకం పూజలు

**న్యాల్‌కల్, నవంబరు 18, ప్రభాతవార్త:** పరమశివుడికి ప్రీతికరమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మండలంలోని హద్నూర్ గ్రామంలో శివలింగానికి నిత్యాభిషేకాలు, రుద్రాభిషేక పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధల మధ్య కొనసాగుతున్నాయి. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రతి కార్తీక మాసంలో నెల రోజుల పాటు గ్రామ భక్తులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో జంగమ స్వామి శివమూర్తి స్వామి వేద మంత్రాలు వల్లిస్తుండగా ఆలయ గర్భగుడిలోని శివలింగానికి అభిషేకాలు నిర్వహిస్తూ రావడం గ్రామంలో ఆనవాయితీగా మారింది. ఈ నెల 14వ తారీఖు నుంచి ప్రారంభమైన కార్తీక మాస పూజలు నెల రోజుల పాటు కొనసాగుతాయని ఆంజనేయస్వామి ఆలయ కమిటి అధ్యక్షులు డప్పూర్ సంగారెడ్డి, గౌరవ అధ్యక్షులు మాతంశెట్టి వీరమణి రాజ్‌కుమార్, ఆలయ అర్చకులు శివమూర్తిస్వామిలు పేర్కొన్నారు.

## ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

**బహుజన ముక్తి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శేఖర్**



విలేఖరులతో మాట్లాడుతున్న బహుజన ముక్తి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శేఖర్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 18, ప్రభాతవార్త:** సంగారెడ్డి శాసన సభ నుంచి తనకు ఓ మారు అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని బహుజన ముక్తి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శేఖర్ అన్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో బహుజన ముక్తి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో పల్పనూరి శేఖర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యా, వైద్య రంగాలను ప్రభుత్వ పరంచేసి ప్రజలందరికి ఉచితంగా అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సుమన్, ఆహ్మాద్, సిద్దిక్, శ్రావణ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, అబ్దుల్ కరీం, అబూ భాకర్, పవన్ కళ్యాణ్, మహమ్మద్ పాషా, వసీం తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎంలపై దీపక్ సింగ్లా అవగాహన



ఈవిఎంలపై అవగాహన కల్పిస్తున్న అధికారి దీపక్ సింగ్లా

**చౌటకూరు, నవంబరు 18, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో శనివాకంర సెకండ్ ఈవిఎంలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అధికారి దీపక్ సింగ్లా, రిటర్నింగ్ అధికారి పాండులు రాజకీయపార్టీల ఎమ్మెల్యే, స్వతంత్ర అభ్యర్థులకు అవగాహన కల్పించారు. అభ్యర్థులు ఈవిఎంపై గల అనుమానాలను నివృతి పర్చుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌గౌడ్, ఆర్ఐ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఝరాసంగంలో పోలీసుల కవాతు



కవాతు నిర్వహిస్తున్న ఆర్‌పిఎఫ్ పోలీసులు

**ఝరాసంగం, నవంబరు 18, ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికలను పురస్కరించుకుని మండల కేంద్రమైన ఝరాసంగంలో శనివారం పోలీ సులు కవాతు నిర్వహించారు. రూరల్ సిఐ వెంకటేశం, ఝరాసంగం ఎస్ఐ రాజేందర్‌రెడ్డల ఆధ్వర్యంలో ఆర్‌పిఎఫ్ పోలీసులు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.

## నేడు ఖేడ్‌కు బండి సంజాయ్ రాక



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జెనవాడే సంగప్ప

**నారాయణఖేడ్, నవంబర్ 18 ప్రభాతవార్త:** నేడు ఆదివారం బిజేపీ అలిండియా జనరల్‌సెక్రటరీ బండి సంజాయ్, కర్ణాటక మాజీ మంత్రి ఔరాద్ ఎమ్మెల్యే ప్రభుచౌహాన్ నారాయణఖేడ్‌కు రానున్నట్లు నారాయణఖేడ్ నియోజకవర్గ బిజేపీ పార్టీ అభ్యర్థి జనవాడే సంగప్ప తెలిపారు. శనివారం నారాయణఖేడ్ బిజేపీ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు నారాయణఖేడ్ పట్టణంలో భవనీ మందిర్ నుంచి రాజీవ్‌గాంధీ, అంబేద్కర్ చౌక్ మీదుగా బసవేశ్వర చౌక్ వరకు రోడ్‌షో కార్యక్రమం ఉంటుందన్నారు. ఉదయం 11 గంటలకు నియోజకవర్గంలోని బిజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బిజేపీ రోడ్ షోకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. రజినీకాంత్, నిజాంపేట మండల పార్టీ అధ్యక్షులు కాశీనాథ్,మహిపాల్, సుధాకర్, మాణిక్యం పాల్గొన్నారు.

## అస్థికలు కలిపేందుకు వచ్చి.. ప్రాజెక్టులో ప్రాణం విడిచి..

**హవేళిఘనపూర్,నవంబర్ 18,ప్రభాతవార్త:** అస్థికలు కలిపెందుకు వచ్చి ప్రాజెక్టులో నీటిలో మునిగి ఇద్దరు మృతి చెందిన సంఘటన మెదక్-కామారెడ్డి జిల్లా సరిహద్దులో గల పోచారం ప్రాజెక్టులో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం కొండాపూర్ గ్రామ పంచాయతీ పరిధి ఇనాం తండాకు చెందిన చౌహన్ హరిసింగ్(45), బాల్‌సింగ్(41), అన్నదమ్ములు. పెద్ద నాన్న లఖ్య మరణించగా అస్థికలను శనివారం ఉదయం ప్రాజెక్టులో కలిపెందుకు వచ్చారు. ఈక్రమంలో హరియా ప్రాజెక్టులో దిగే క్రమంలో నీట మునిగాడు. గమనించిన బాల్ సింగ్ అన్నను కాపాడే క్రమంలో ఇద్దరు నీట మునిగారు. ఈ విషయం తెలుసుకున్న హవేళి ఘనపూర్ పోలీసుల గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాలను బయటకు తీసి పంచానామ అనంతరం శవ పరీక్ష నిమిత్తం మెదక్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆనంద్ గౌడ్ తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కొండపాక, నవంబర్ 18, ప్రభాతవార్త** కొండపాక గ్రామానికి చెందిన పెంబర్ల చంద్రవ్వ అనారోగ్యంతో శనివారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి ఎంపిటీసీ భర్త అరుట్ల కనకయ్య ద్వారా రూ.10 వేలను ఆర్థిక సహాయంగా పంపించి అందజేశారు. అదే విధంగా భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ గ్రామస్తుల ద్వారా మృతుని కుటుంబ సభ్యులకు గ్రామస్తుల ద్వారా రూ.5 వేలను ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయం అందించి వారివురికి రుణపడి ఉంటామని కుటుంబ సభ్యులు తెలిపారు.

# రక్త, అవయవ దానాలపై అవగాహన అవసరం

**లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ జి. బాబురావు**

**రామాయంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త :**

రక్త, అవయవదానాలు నేటి సామాజిక పరిస్థితులలో బాధితులకు చాలా అవసరమని లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జి. బాబురావు అన్నారు. ఎందిరివో అవయవాలు అనివార్య కారణముల చేత పనిచేయక, అవయవదానం చేసే దాతల కొరకు ఎదురు చూస్తున్నారని, ఈ విషయంలో ప్రజలకు సరైన అవగాహన లేక దాతలు ముందుకు రావడం లేదని, మరణించిన తర్వాత కాల్చడమో, లేదా పూడ్చడం చేస్తున్నారని, దానివల్ల మనిషి జన్మకు సార్థకత కూడా ఉండదని, బాబూరావు అభిప్రాయపడ్డారు. శుక్రవారం రాత్రి కొంపల్లి లోని ఎస్.పి.జి గ్రాండ్ హోటల్‌లో జరిగిన లయన్స్ రెండవ క్యాబినెట్ సమావేశంలో లయన్స్ క్లబ్ రామాయంపేట జిల్లా చైర్మెన్ లయన్ డా.ఏలేటి రాజశేఖర్‌రెడ్డి రూపొందించిన రక్త, అవయవదాన ప్రచార గోడపత్రికను ఆయన విడుదల చేస్తూ పై మాటలు మాట్లాడారు. గత రెండు దశాబ్దాలుగా రక్త, అవయవదానం పైన రాజశేఖరరెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించడం వల్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రజలు ముందుకు వస్తున్నారని, మెదక్ జిల్లాలో కూడా ఇటీవల ముగ్గురు ముందుకు వచ్చారని పేర్కొంటూ రాజశేఖర్‌రెడ్డిని అభినందించారు. గత కొంత కాలంగా లయన్స్ క్లబ్ ద్వారా చేపట్టిన సేవా కార్యక్రమాలను గుర్తించి, లయన్స్ పాస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డగ్లస్ ఆలెక్సన్డర్ ప్రశంసాపత్రాన్ని లయన్స్ జిల్లా గవర్నర్ లయన్ వేమూరి లక్ష్మీ అందజేసారు. గత 34 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ రామాయంపేట ద్వారా విస్తృత సేవలందిస్తున్న రాజశేఖర్‌రెడ్డిని పలువురు క్యాబినెట్ సభ్యులు కొనియాడారు. ఈ సమావేశంలో వైస్ గవర్నర్‌లు లయన్ నగేష్ పంపాటి, అమర్‌నాథ్‌రావు, మాజీ గవర్నర్లు సి. ప్రకాష్ రావు, గాంధాని శ్రీనివాస్, జి.ఆర్. సుర్యారాజ్, పి. బసవేశ్వర్ రావు, వైన శ్రీనివాసరావు, కొడాలి కిషోర్, ఎమ్. నాగరాజు, కె. సూర్యనారాయణ, నర్సింహరాజు, మర్రి ప్రవీణ్, టి.విజయలక్ష్మి, ఇతర క్లబ్‌లనుండి రీజియన్ చైర్మెన్‌లు జోన్‌చైర్మెన్‌లు, క్యాబినెట్ సభ్యులు దేమె యాదగిరి, పొడెండ్ల లక్ష్మణ్ యాదవ్, ఉలిసే దామోదర్‌రావు లతో పాటు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.



రక్త, అవయవ ప్రచార గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న బాబురావు



సమావేశంలో మాట్లాడుతున్న జనరల్ అబ్జర్వర్ జయశ్రీ ఎస్ బోజు

## ఈవిఎం,వివిప్యాట్ల వినియోగంపై పూర్తి అవగాహన కలిగిఉండాలి

**-జనరల్ అబ్జర్వర్ జయశ్రీ ఎస్ బోజు**

**ప్రభాతవార్త ప్రతినిధి, సిద్దిపేట**

సాధారణ ఎన్నికల ప్రక్రియలో ఈవిఎం మిషన్ల ప్రక్రియలో బ్యాలెట్ యూనిట్ వివిప్యాట్ యూనిట్ కంట్రోల్ అనుసంధానం,అపరేట్ చేసే విధానం పోలింగ్ రోజున మాక్ ప్రక్రియ గురించి తెలియచేస్తూ అనంతరం పోలింగ్ ముగిసేవరకు ప్రతీ విషయం గురించి అవగాహన కలిగి ఉండాలని శనివారం జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్‌జీవన్ పాటిల్ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశమందిరంలో జనరల్ అబ్జర్వర్ జయశ్రీ ఎస్ బోజు (ఐఎఎస్)హుస్నాబాద్ 32,సిద్దిపేట 33తో పాటు జనరల్ అబ్జర్వర్ మన్మోహన్ ప్రసాద్ ఐఎఎస్,దుబ్బాక 41,గజ్వేల్ 42సమక్షంలో జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో జిల్లా మాస్టర్ శిక్షణ అధికారులతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిక్షణలో మైక్రోఅబ్జర్వర్లు ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా నియమించిన ఏర్పాట్లను ముందస్తుగా పరిశీలించుకోవాలని సూచించారు.క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌ల ప్రిసైడింగ్ అధికారుల అసిస్టెంట్లు అదర్ ప్రిసైడింగ్ అధికారులతో పాటు మీరు కూడా భాగస్వాములు కానీ మీరు పరిశీలకులు మాత్రమే ప్రతిదీ పరిశీలిస్తూ ఉండాల్సి ఉంటుందన్నారు.కానీ అథారిటీ మొత్తం ప్రిసైడింగ్ అధికారులకు ఉంటుందని స్పష్టం చేశారు. మీరు ఇచ్చిన పిపిటి బుక్‌లో తప్పనిసరిగా క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకోవాల్సి ఉంటుదన్నారు. పోలింగ్ ప్రక్రియలో మీరు కళ్ళతో చూసినపుడు మాత్రమే ఈసిఐ మార్గదర్శకాల ప్రకారం రిపోర్టులో సంతకాలు చేయాలని సూచించారు.సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల ప్రక్రియన వెబ్‌కాస్టింగ్ ద్వార ప్రతీ మూమెంట్‌ను కలెక్టర్ కార్యాలయంలో వీక్షించడం స్టోరేజి చేయడం జరుగుతుందనే విషయాన్ని ప్రతీ ఒక్క మైక్రో అబ్జర్వర్ గుర్తుపెట్టకోవాలన్నారు. రెండు రోజుల పాటు శిక్షణ తరగతుల్లో ప్రతీ ఒక్క మైక్రో అబ్జర్వర్ పాల్గొని మాస్టర్ ట్రైనర్ తెలిపిన విధంగా ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకుని100శాతం శిక్షణను సద్వినియోగం చేసుకుని క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో ఎర్రర్‌ఫ్రీ ఎలక్షన్ కండక్ట్ చేసే విధంగా నేర్చుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో లీడ్‌బ్యాంక్ మేనేజర్ మరియు అబ్జర్వర్ నోడల్ ఆఫీసర్ సత్యజిత్ ఎలక్షన్ సూపరింటెండెంట్ రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## చెరుకు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**-విలేఖరులతో మాజీ మంత్రి చంద్రశేఖర్**



విలేఖరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి చంద్రశేఖర్

**జహీరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** చెరుకు రైతుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మాజీ మంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్‌తో కలిసి మాట్లాడుతూ చెరుకు రైతులకు ట్రైడెంట్ కర్మాగాయ యాజమాన్యం 9 కోట్ల రూపాయలు బకాయి పడి ఉందని, బకాయిల కొరకు రైతులు పలు ఉద్యమాలు చేస్తున్నా అధికార పార్టీ నాయకులుకు గాని, రాష్ట్ర మంత్రికి గాని ఏ మాత్రం పట్టకపోవడం విడ్డూరంగా ఉందని, ఇదేలా రైతు పాలన అని ప్రశ్నించారు. బకాయిలు చెల్లింపచేయిస్తామని, త్వరలోనే కర్మాగారాన్ని ప్రారంభించి చెరుకును గానుగాడిస్తామని బిఆర్ఎస్ ఎమ్మెల్యే, నేతలు హామి చేసి విఫలమయ్యారని దుయ్యబట్టారు. ఆరుగాలం కష్టించి పండించిన చెరుకు రైతును ఎక్కడికి తోలాలో అన్న ఆందోళనలో రైతులు ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే చెరుకు రైతుల బకాయిలు చెల్లించేలా, కర్మాగారం పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యమ్రంలో మాజీ ఎంపి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సురేష్‌కుమార్ శెట్కార్, ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, నాయకులు యంజి రాములు యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, అశోక్, అప్పారావు, హర్షద్, ఎండి ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

## రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

**మనోహరాబాద్, నవంబర్18 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ప్రజలు గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు, కాళ్లకల్ సర్పంచి నత్తి మల్లేష్ ముదిరాజ్, మనోహరాబాద్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు కమ్మరి నరేంద్ర చారిలు అన్నారు. శనివారం చెట్ల గౌరారం గ్రామంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. మన భారత ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రంలో బీసీ సీఎంను ప్రకటించడం శుభపరిణామం అన్నారు. బీసీలకు ప్రత్యేక స్థానం కల్పిస్తున్న బీజేపీ పార్టీ వల్లనే బీసీలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ అత్యధిక మెజారిటీతో గెలుస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, మండల ఉపాధ్యక్షులు నరేష్‌గౌడ్, బీజేవైఎం నాయకులు కుమ్మరి నాగరాజు, ప్రభాకర్‌గౌడ్, నత్తి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సూర్యప్రకాష్‌కు శిలన్యాస ఆహ్వాన పత్రిక అందజేత



డాక్టర్ సూర్యప్రకాష్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న శివకుమార్‌గౌడ్

**శివ్వంపేట, నవంబర్18 ప్రభాతవార్త:**

ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో అంగరంగ వైభవంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని గూడూరు గ్రామంలో శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్‌గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో నిర్మించబోయే జగద్గురు దత్తాత్రేయ మహాస్వామి మందిరం నిర్మాణంతో పాటు షిర్డి సాయిబాబా మందిర నిర్మాణానికి డిసెంబర్ 7న శ్రీ విశ్వంజీ విశ్వయోగి మహారాజ్ కరకములచే నిర్మించబోయే శిలన్యాస కార్యక్రమానికి తప్పకుండా రావాలని కోరుతూ విశ్వంజీ మహారాజ్ ప్రియ శిష్యులు, హైదరాబాద్ కేర్ హాస్పిటల్, విశ్వయోగి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సీఈవో డాక్టర్ సూర్య ప్రకాష్‌కు శనివారం ఆహ్వాన పత్రికను శ్రీగురు పీఠం ఫౌండర్, చైర్మన్ శివకుమార్‌గౌడ్ ఆహ్వానించడం జరిగింది. డిసెంబర్ 7న ఉదయం 8.40 నిమిషాలకు దివ్యమైన ముహుర్తలో అతిరథ మహారథులు పాల్గొననున్న శ్రీ గురుపీఠంలో అత్యంత వైభవోపేతంగా జరుగబోయే శిలన్యాస కార్యక్రమానికి తప్పకుండా రావాలని ఆహ్వానించినట్లు శివకుమార్‌గౌడ్ మీడియాకు తెలిపారు.

## చెరుకు రవానాను అడ్డుకునే జీఓను రద్దు చేయాలి

**- విలేఖరుల సమావేశంలో రైతు నాయకులు ఢిల్లీ వసంత్**

**జహీరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** చెరుకు రవాణాను అడ్డుకునే జీఓను వెంటనే ఉపసంహరించుకోవాలని రైతు ఉద్యమకారులు ఢిల్లీ వసంత్, మాజీ జడ్పీటిసి స్యులు నరసింహారెడ్డలు డిమాండ్ చేశారు. రైతులు పండించిన చెరుకును ఇతర రాష్ట్రాలకు గానుగాడించేందుకు తరలించకుండా అసిస్టెంట్ కేన్ కమీషనర్ విడుదల చేసిన జీఓను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. శనివారం పట్టణంలో చెరుకు రైతులతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఢిల్లీ వసంత్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని కొత్తూర్(బి)లో గల ట్రైడెంట్ చక్కర కర్మాగారాన్ని ప్రారంభించకపోవడంతో రైతులు ఆరుగాలం కష్టించి పండించిన చెరుకును ఇతర కర్మాగారాలకు తరలించకుంటే పోలంలోనే పంట ఎండిపోయి ఆర్థికంగా రైతులు నష్టాలకు లోనుకాకతప్పదని గుర్తు చేశారు. ఇతర కర్మాగారాలకు చెరుకు తరలిస్తూ ఉంటే అసిస్టెంట్ కేన్ కమీషనర్ పోలీసుల సహాయంతో చెరుకు లారీలను అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. చెరుకు కర్మాగారాన్ని ప్రారంభించకుండా, బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కర్మాగార యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సింది పోయి రైతులను కష్టనష్టాలకు గురయ్యేలా చేయడం ఏమిటని ఢిల్లీ వసంత్ ప్రశ్నించారు.



వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

# అబద్ధాలతో కరపత్రాల పంపిణీ దుర్మార్గం

**పబ్లిషర్ పేరు లేకుండా కరపత్రాల పంపిణీపై ఆగ్రహం**
**ఈసీకి ఫిర్యాదు చేశామన్న దేవేందర్‌రెడ్డి**

**రామాయంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త :**

పచ్చి అబద్దాలతో కరపత్రాలు పంపిణీ చేయడం దుర్మార్గపు చర్య అని బీఆర్ఎస్ నాయకులు దేవేందర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలా తోక లేకుండా కరపత్రాలు ముద్రించి పట్టణంలోని 8,9 వార్డుల్లో పంపిణీ చేశారన్నారు. ఎమ్మెల్యే, మంత్రి రామాయంపేట రెవెన్యూ డివిజన్, డిగ్రీ కళాశాల ఇస్తామన్న హామీ నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని ముద్రించినట్లు తెలిపారు. కానీ రామాయంపేట రెవెన్యూ డివిజన్, డిగ్రీ కళాశాలను ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, మంత్రి హరీష్‌రావుల చొరువతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే కోనాపూర్ పిఎసిఎస్‌లో అవినీతి జరిగిందని కోర్టు తెలిపినట్లుగా కరపత్రంలో ముద్రించారని, అది కూడా అబద్ధమేనని, కోర్టు తనకు అనుకూలంగా స్టే ఇచ్చిందని తెలిపారు. ఇలాంటి అబద్ధాలతో కూడిన కరపత్రంలో కనీసం పబ్లిషర్ పేరు కూడా లేకుండా ముద్రించినట్లు వివరించారు. ఈ విషయమై 11 మందిని గుర్తించామని, వారిపై కేసు నమోదు చేయాలని ఈసీకి, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతున్నామని భయంతో ఇలాంటి చిల్లర చేష్టలకు దిగుతున్నారని ఆయన విమర్శించారు. ఈసీ తక్షణమే స్పందించి అబద్దాలతో పబ్లిషర్ పేరు లేకుండా కరపత్రాలు పంపిణీ చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మెన్ బాదె చంద్రం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండారి మహేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దేవేందర్‌రెడ్డి



నాగ్సాన్‌పల్లిలో మాక్ పోలింగ్ నిర్వహిస్తున్న విద్యార్థులు

## నాగ్సాన్‌పల్లిలో విద్యార్థుల మాక్ పోలింగ్

**పాపన్నపేట, నవంబరు 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగ్సాన్‌పల్లిలోని ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు మాక్‌పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులు ఎమ్మెల్యే అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేయగా విద్యార్థులు ఎన్నికల రిటర్నింగ్ అధికారులుగా నామినేషన్‌లకు స్క్రుటిని నిర్వహించి మిగిలిఉన్న నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులకు ఎన్నికల గుర్తును కేటాయించారు. పాఠశాలలో విద్యను అర్జిస్తున్న 138 విద్యార్థులు మాక్ పోలింగ్‌లో పాల్గొ న్నారు. కార్యక్రమంలో డిఈఓ రాధాకిషన్, ఎంఈఓ సుదర్శన్ మూర్తి, సీప్ నోడల్ అధికారి రాజిరెడ్డి, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు ఆరో గ్యం, సురేందర్ గౌడ్,ప్రధానోపాధ్యాయులు రాంకిషన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాస్టర్ ట్రైనర్లకు డిఆర్‌ఓ శిక్షణ



మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇస్తున్న డిఆర్‌ఓ నగేష్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 18, ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికలను పురస్కరించుకుని మాస్టర్ ట్రైనర్లు పూర్తి స్థాయిలో అవగాహన పొంది ఉండాలని, నియోజకవర్గ స్థాయి పోలింగ్ సిబ్బందికి శిక్షణ కల్పించాలని డిఆర్‌ఓ నగేష్ అన్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో పున:శ్చరణ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ నగేష్ మాట్లాడుతూ ఈ నెల 21, 22, 23వ తారీఖులలో ఆయా అసెంబ్లి నియోజకవర్గాలలో ప్రీసీడింగ్ అధికారులు, సహాయ ప్రీసైండింగ్ అధికారులు, పోలింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు పూర్తి స్థాయిలో సిద్దంగా ఉండాలన్నారు. పోలింగ్ సిబ్బందికి అన్ని అంశాలపై పూరినత పట్టు సాధించేలా శిక్షణలో అవగాహన కల్పించాలని సూచించారు.

## న్యాల్‌కల్‌లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్



న్యాల్‌కల్‌లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

**న్యాల్‌కల్, నవంబరు 18, ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికలను పురస్కరించుకుని మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో శనివారం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. డిఎస్‌పి వి రఘు, రూరల్ సిఐ నోముల వెంకటేశం, హద్నూర్ ఎస్ఐ రామనాయుడు ఆధ్వర్యంలో సిఆర్‌పి, పోలిసు సిబ్బంది గ్రామంలోని పురవీధుల గుండా కవాతు నిర్వహించారు.

## వృత్తివిద్య ఎంఈఓటి ఎస్సీ ఎస్టీ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా బానోతు వాల్యనాయక్

**హుస్నాబాద్,నవంబరు18,ప్రభాతవార్త**

హుస్నాబాద్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో వృత్తివిద్య విభాగానికి చెందిన ఉపన్యాసకులు బానోతు వాల్యనాయక్‌ను రాష్ట్ర సంయుక్తకార్యదర్శిగా నియమితులైనట్లు ఈ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బరిగెల నారాయణ తెలిపారు.ఈ సందర్భంగా వాల్య మాట్లాడుతూ తన నియామకం పట్ల తాను నిబద్ధతతో పనిచేస్తూ తన పరిధిలోని సమస్యలకు పరిష్కారం చూపే దిశగా అడుగులు వేస్తానని ప్రకటించారు.ఈ సందర్భంగా బరిగెల నారాయణతో పాటు అసోసియేట్ అధ్యక్షులు గొంటి రవికి కృతజ్ఞతలు తెలిపారు.

## రుస్తుంపేట ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్



మాక్ పోలింగ్‌లో ఓటు వేయడానికి క్యూలో నిలుచున్న విద్యార్థులు

**నర్సాపూర్, నవంబర్ 18.ప్రభాతవార్త:** మండల పరిధిలోగల రుస్తుంపేట గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ (మాదిరి ఎన్నికలు) నిర్వహించారు. ఈసందర్భంగా విధ్యార్థులకు ఎన్నికల నామినేషన్, పోలింగ్, ఓటింగ్ విషయాలపై అవగాహన కల్పించారు.ఈ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల గుర్తులను కేటాయిస్తారని తెలిపారు.ఈ ఎన్నికల నియమావళి పై ఎన్నికల నిర్వహణ వంటి తదితర విషయాల పై విధ్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా విధ్యార్థులు మాక్ పోలింగ్ లో ఓటు వేయడానికి క్యూలో నిల్చోని ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ మాక్ పోలింగ్ కార్యక్రమంలో సాంఘీక శాస్త్రం ఉపాధ్యాయులు చెలిమెటి కృష్ణ సమక్షంలో జరిగాయి. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి,ఉపాధ్యాయులు పద్మజ,సుధారాణి, శ్రీలత, పాపయ్య, సుదర్శన్, విధ్యార్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్‌కు మద్దతు పలికిన కురుమ గొల్లలు

**కొండాపూర్, నవంబరు 18, ప్రభాతవార్త:** మండలంలోని మల్కాపూర్ గ్రామ శివారులోని గోకుల్ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన కురుమ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో కురుగ గొల్లలు బిఆర్ఎస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.మాజీ కుర్మ సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీహరి, డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, బిరయ్య యదవ్, మామిల్ల రాజేందర్, మండల కురుమ సంఘం అధ్యక్షులు జెలేందర్, నాయకులు శేఖర్ నాయకులు పాల్గొన్నారు.



బిఆర్‌ఎస్‌కు మద్దతు పలుకుతున్న కురుమ గొల్లలు